విశాలాంధ్ర అనంతపురం
www.visalaandhra.com
కర్నూలు, ఆదివారం 21, సెప్టెంబర్ 2025

వీఆర్వో అవినీతికి అడ్డే లేదు..!

▶▶పాస్ బుక్ ఇవ్వలేదని రైతు ఆవేదన

▶▶డబ్బుల ఇవ్వమని అడిగితే దుర్భాషలా..!

విశాలాంధ్ర-పామిడి: పామిడి తాహసిల్దార్ కార్యాలయంలో వీఆర్వో సుదీర్ బాబు అవినీతికి పాల్పడ్డారని ఆరోపణలు వస్తున్నాయి. వీఆర్వో సుదీర్ బాబు అవినీతి కార్యకలాపాలు ఇప్పుడు ఒకటొకటి బయటపడుతున్నాయి, వాట్సప్ గ్రూపులో వైరల్ అవుతున్న వీడియో క్లిప్ అవినీతి ఆరోపణల నేపథ్యంలో వీఆర్వో సుదీర్ బాబు పై జిల్లా ఉన్నత అధికారులు చర్యలు తీసుకోవాలని పామిడి ప్రజలు విమర్శిస్తున్నారు. చక్కర్లు కొడుతున్న వీడియోలలో మాటలో నా పేరు సింగంశెట్టి సూరి నాది కొట్టాలపల్లి గ్రామం నాకు పామిడి మండలంలో తంబళ్ళపల్లి గ్రామంలో నాలుగు ఎకరాల పొలం ఉంది ఆ పొలానికి పాస్ బుక్ ఎక్కించడానికి వీఆర్వో దగ్గరికి వెళితే ఎనిమిది వేల రూపాయలు ఖర్చు అవుతుందిఅన్నారు. నేను అంత ఇవ్వలేను 4వేల రూపాయలు ఇవ్వగలనని మే 10వ తేదీన వీఆర్వో సుధీర్ బాబుకు తాహసిల్దార్ కార్యాలయంలోనే పాసుబుక్కులు ఎక్కించడానికి 4000 ఇచ్చానని, కొని నెలలు గడుస్తున్న పొలం పాస్ బుక్కు ఇవ్వలేదని, నా డబ్బులు నాకు తిరిగి ఇవ్వమని ఇవ్వకుండా ఉన్నాడని, పాసు పుస్తకాలు పోస్టల్ ద్వారా వస్తాయన్నారు. అప్పటినుంచి పోస్ట్ ఆఫీస్, తాహసిల్దార్ కార్యాలయం చుట్టూ రోజు తిరుగుతున్నానని, డబ్బులు అడిగితే రేపు ఉదయం ఆఫీసుకు రా ఇస్తానన్నారు. ఇంతవరకు డబ్బులు గాని, పాసు బుక్కు గాని ఇవ్వకుండా వీఆర్వో సుదీర్ బాబు తిప్పుకుంటూ నన్ను మానసిక వేదనకు గురి చేస్తున్నాడని ఎలాగైనా నాకు న్యాయం జరిగేలా చూడాలని, నేనొక నిరుపేద రైతులని కంటతడి పెట్టాడు. వీఆర్వో సుధీర్ బాబుకి అవినీతికి హద్దే లేకుండా పోయిందని ఆగ్రామస్థులు ఆరోపిస్తున్నారు. ప్రతి పనికీ ఒక రేటును నిర్ణయించి జలగలా పీక్కుతిం టున్నాడని, ఆరోపిస్తున్నారు.

వివరణ : పామిడి తాహసిల్దార్ షర్మిల వివరణ కోరితే వాట్సాప్‌లో వీడియోలు వస్తున్నది వాస్తవమే శనివారం ఆఫీస్‌కి పిఆర్‌ఓ సుధీర్ బాబు హాజరు కాలేదు. వీఆర్వో సుదీర్ బాబును విచారణ చేసి ఉన్నతాధికారులకు రిపోర్ట్ పంపిస్తామని తెలిపారు.

గొర్రెల మందపై చిరుత, నక్కదాడి

30 గొర్రెపిల్లల మెడలు కొరికి చంపిన చిరుత

విశాలాంధ్ర-కళ్యాణదుర్గం: కంబదూరు మండలం కర్తన పర్తి గ్రామ నివాసి చెన్నక్క కుమారుడు బి.మహేంద్రకి చెందిన గొర్రెల మందపై శుక్రవారం చిరుత నక్క దాడి చేసింది. నాలుగు నెలల వయసున్న గొర్రె పిల్లల మెడలను కొరికి తిన్న చిరుతనక్క అక్కడి నుండి పరారైంది. గొర్రెల యజమాని గొర్రెలమంద దగ్గరికి వచ్చి చూడగా 30 గొర్రె పిల్లలు మృతి చెందిన దృశ్యాన్ని చూసి బోరున విలపించారు. దసరా పండుగ కి గొర్రెపిల్లలు (బొడుగలు) అమ్మకాలు జరిపి ఉంటే రూ.2 లక్షలు వచ్చేవని గొర్రెల యజమాని మహేంద్ర వాపోయాడు. శనివారం అటవీ శాఖ అధికారులు సంఘట నా స్థలానికి వెళ్లి జరిగిన నష్టాన్ని అంచనా వేశారు. ప్రభుత్వానికి నివేదిక పంపుతామని ఫారెస్ట్ అధికారులు తెలిపారు.

వాహనమిత్ర దరఖాస్తు గడువు పొడిగించాలి

విశాలాంధ్ర - అనంతపురం రూరల్ : ఆటో డ్రైవర్లు ఎదుర్కొంటున్న సమ స్యలు పరిష్కరించాలని ఏఐటీయూసీ జిల్లా అధ్య క్షులు రాజేష్ గౌడ్ డిమాండ్ చేశారు. ఏఐటియుసి అనుబంధ అనంతపురము ఆటో డ్రైవర్స్ యూని యన్ ఆధ్వర్యంలో శనివారం రవాణా శాఖ డిటిసి వీర్రాజును కలిసి వినతి పత్రం అందజేశారు. రాజేష్ గౌడ్ మాట్లాడుతూ రవాణా రంగంలో పనిచేస్తున్న ఆటో డ్రైవర్లకు రాష్ట్ర ప్రభుత్వం దసరా పండుగకు వాహన మిత్ర పథకం ద్వారా రూ.15 వేలుఇస్తామని ప్రకటించిందన్నారు. ఆన్లైన్ ద్వారా దరఖాస్తు చేసుకోమని చెప్పినా సర్వర్ సమస్య వలన 50శాతం కూడా ఇప్పటి వరకూ దరఖాస్తు చేసుకో లేదన్నారు. వెంటనే దరఖాస్తు గడువు పొడిగించాలని డిమాండ్ చేశారు. ఇంతకు ముందు రవాణాశాఖ ఆటో కార్మికులకు ప్రత్యేక మేలా నిర్వహించి లైసెన్సులు మంజూరు చేసేవారు. ఇప్పుడు కూడా లైసెన్స్ మేలా నిర్వహించాల న్నారు. ఇదివరకు వాహనాలకు ఎఫ్సి నిర్వ హణ రవాణా శాఖనే నిర్వహించేది కానీ ఇప్పుడు ప్రైవేటు వ్యక్తులకు అప్పజెప్పడాన్ని వ్యతిరేకిస్తున్నామన్నారు. వాహనాల ఎఫ్సిల నిర్వహణ పూర్తిగా రవాణా శాఖనే నిర్వహించాలన్నారు. ఈ కార్యక్రమంలో ఏఐటియుసి నగర ప్రధాన కార్యదర్శి కృష్ణుడు, ఆటో డ్రైవర్స్ యూనియన్ జిల్లా అధ్యక్షులు రాజు, జిల్లా ఉప ప్రధాన కార్యదర్శి కృష్ణానాయక్, సహాయ కార్యదర్శులు రమేష్, నాగేంద్ర, నరసింహ పాల్గొన్నారు.

కొత్త రోడ్లు ఏర్పాటుకు నిధులు మంజూరు చేయాలి

ఎమ్మెల్యే బండారు శ్రావణి శ్రీ

విశాలాంధ్ర - నార్పల : నియోజక వర్గంలో రోడ్ల మరమ్మతులకు, కొత్త రోడ్లు ఏర్పాటుకు నిధులు మంజూరు చేయాలని ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ నియోజవర్గ రోడ్ల అభివృద్ధి గురించి వినతి పత్రం అందజేశారు. గత వైసీపీ ప్రభుత్వ హయాంలో నియోజకవర్గ పరిధి లోని చాలా రోడ్లు అభివృద్ధికి నోచుకోలేక, నిర్లక్ష్యానికి గురయ్యాయి. కనీసం రోడ్ల మరమ్మత్తు పనులు కూడా గత ప్రభుత్వం చేపట్టకపోవడంతో అనేక గ్రామాలలో రోడ్లు చాలా అద్వాన్న పరిస్థితుల్లో ఉన్నాయి. వర్షాలకు నియోజవర్గంలోని గ్రామీణ ప్రాంతాల రోడ్లన్నీ దెబ్బతిన్నాయి. ఈ నేపథ్యంలో పంచాయతీరాజ్ శాఖ తరపున రోడ్ల మరమ్మతుకు, కొత్త రోడ్ల నిర్మాణానికి అధిక నిధులు మంజూరు చేయాలని కోరారు. అనంతరం గండికోట రిజర్వాయర్ నీటి ప్రాజెక్టులకు సంబంధించిన ప్రాజెక్టు సమగ్ర నివేదికను ఆర్.డబ్ల్యూ.యస్ మిగతా శాఖల అధికారులు ద్వారా పరిపాలన అనుమతులు మంజూరు కొరకు అడగడం జరిగిందన్నారు. నియోజకవర్గ పరిధిలోని తాగునీటి సమస్యలు ఎక్కువగా ఉన్నాయని తెలిపారు. ముఖ్యంగా పుట్లూరు, యల్లనూరు మండలాల్లో నీటి సమస్య పరిష్కారానికి గండికోట నీటి ప్రాజెక్టు ఎంతో సౌలభ్యంగా ఉంటుంది. జల్ జీవన్ మెషీన్ ద్వారా నీటి ప్రాజెక్టులకు పంచాయితీ రాజ్ శాఖ తరపున అనుమతులు ఇవ్వాలని కోరగా.. విషయాలన్నీ విన్న ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ సానుకూలంగా స్పందిస్తూ, నిధుల మంజూరుకు కృషి చేస్తామని హామీ ఇచ్చారు.

స్త్రీతోనే శక్తివంతమైన కుటుంబం

విశాలాంధ్ర-రాప్తాడు: స్త్రీతోనే శక్తివంతమైన కుటుంబం సాధ్యమని డీఎంహెచ్ఓ ఈ.భ్రమరాంబదేవి అన్నారు. రాప్తాడు-2 సచివాలయ పరిధిలో డాక్టర్ శివకృష్ణ,డాక్టర్ శ్రావణి ఆధ్వర్యంలో ఆరోగ్యవం తమైన స్త్రీ శక్తివంతమైన కుటుంబం" కార్యక్రమాన్ని నిర్వహించారు. డీఎంహెచ్ఓ మాట్లాడుతూ స్త్రీ ఆరోగ్యంగా ఉంటేనే కుటుంబము వృద్ధిలోకి వచ్చి,దేశ భవిష్యత్తుకు దిక్సూచి అవుతుందన్నారు. మహిళలకు కేన్సర్ స్క్రీనింగ్ పరీక్షలు, పౌష్టికాహారంపై అవగాహన, రక్తహీనత లోపము వలన కలిగే అనారోగ్యాలు, మాతా శిశు సంరక్షణ సేవలు, క్షయ వ్యాధి, వంశానుగత రక్తరుగ్మత, మానసిక ఆరోగ్యం, కుటుంబ సంక్షేమ కార్యక్రమంపై అవగాహన కల్పించారు. స్వర్ణ ఆంధ్ర స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమము క్రింద మొక్కలు నాటారు. ఈ కార్యక్రమంలో సర్పచ్ సాకే తిరుపాల్,ప్రధాన కార్యదర్శి దగ్గుపాటి శ్రీనివాసులు, డెమో త్యాగరాజు, హెల్త్ ఎడ్యుకేటర్ గంగాధర్, సీహెచ్ఓ శివప్రసాద్, సూపర్వైజర్లు నరసింహ, అరుణ, ల్యాబ్ టెక్నిషియన్ శ్రీధర్ బాబు, ఫార్మసీ ఆఫీసర్ మూర్తి, ఐసీఎడిస్ సూపర్వైజర్ నాగరత్న, ఎం.ఎల్.హెచ్.పిలు, ఏఎన్ఎంలు, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

పంటలు ఆరబెట్టుతున్న రైతులు

వాహనాల రాకపోకలకు తీవ్ర ఇబ్బందులు

అధికారులు రైతులకు అవగాహన కల్పించాలి

విశాలాంధ్ర-గుమ్మగట్ట: రాయదుర్గం నుండి మండల కేంద్రమైన గుమ్మగట్టకు వెళ్లే ప్రధాన రహదారుల్లో రైతులు మొక్కజొన్న పంటను రైతులు ఆరబెడుతున్నారు. దీనివల్ల అనునిత్యం రాయదుర్గం పట్టణం నుండి మండల కేంద్రానికి వెళ్లే వాహనదారులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నట్లు వారు వాపోతున్నారు. దీనివల్ల ప్రమాదాలు జరిగే అవకాశాలు ఉన్నాయని పలువురు వాహనదారులు చెబుతున్నారు. అనునిత్యం ఈ ప్రధాన రహదారిలో విద్యార్థులు, రైతులు, అధికారులు, అనధికారులు పలు వాహనాల్లో తిరుగుతుంటారు. రోడ్డుకు సగభాగం రైతులు మొక్కజొన్న పంటను ఆరబెట్టుకోవడంతో రాకపోకలకు తీవ్రంగా అంతరాయం కలుగుతుందని పలువురు వాహనదారులు ఆవేదన చెందుతున్నారు. ఈ విషయాన్ని గమనించి అధికారులు రైతులకు అవగాహన కల్పించాల్సిన ఆవశ్యకత ఎంతైనా ఉందని పలువురు వాహనదారులు విజ్ఞప్తి చేస్తున్నారు. అధికారులు అవగాహన కల్పిస్తే ప్రమాదాలను అరికట్టినవారవుతారనివాహనదారులు పేర్కొంటున్నారు.

స్వర్ణాంధ్ర స్వచ్ఛ ఆంధ్ర- గ్రీన్ ఏపీ

విశాలాంధ్ర-డి.హీరేహాళ్: మండల పరిధిలోని మల్లికేతి మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల ఆవరణంలో శనివారం రాయదుర్గం మార్కెట్ యార్డ్ చైర్మన్ యు.హనుమంత రెడ్డి, మండల పరిషత్ అభివృద్ధి అధికారి ఎస్ దాసనాయక్ మొక్కలు నాటరు. ఈ కార్యక్రమంలో ఆర్‌డబ్ల్యుఎస్ ఏఈ పంచాయతీ కార్యదర్శి పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఎన్ఆర్ఈజీఎస్ ఏపీఓ వారి సిబ్బంది, స్థానిక ప్రజలు పాల్గొని విజయవంతం చేశారు.

ఇంచార్జ్ ఎంపీడీవోగా ఏం.శేషారెడ్డి

విశాలాంధ్ర-నార్పల: ఇన్చార్జ్ ఎంపీడీవోగా ఏం శేషారెడ్డి శనివారం మండల పరిషత్ కార్యాలయంలో బాధ్యతలు స్వీకరించారు. ఇక్కడ ఎంపీడీవో పనిచేసిన మమతా దేవి మెడికల్ లీవ్‌లో ఉండడం వల్ల ఎంపీడీవో ఇన్చార్జిగా శేషారెడ్డికి బాధ్యతలు అప్పగించారు. ఎంపీడీవో కార్యాలయంలో శేషారెడ్డి సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు.అందరి సహకారంతో గ్రామాల అభివృద్ధితో పాటు మండల అభివృద్ధిలో భాగస్వాములు కావాలని ఆయన పిలుపునిచ్చారు.

టిప్పర్ ఢీకొని యువకుడు దుర్మరణం

విశాలాంధ్ర-రాప్తాడు: ద్విచక్ర వాహనంలో వస్తున్న యువకుడిని ఎదురుగా వేగంగా వచ్చిన టిప్పర్ ఢీకొనడంతో సంఘటన స్థలంలోనే దుర్మరణం పాలైన సంఘటన శనివారం సాయంత్రం చోటుచేసుకుంది. రాప్తాడు మండలం రామనేపల్లి గ్రామానికి చెందిన వ్యవసాయం చేసుకునే వాల్మీకి శ్రీనివాసులు, రాధమ్మల కుమారుడు శ్రీకాంత్ (28) వ్యవసాయ పనుల నిమిత్తం ఉదయం కనగానపల్లి వద్ద ఉన్న తోటవద్దకు వెళ్ళాడు. తిరుగు ప్రయాణంలో సాయంత్రం రామనేపల్లి గ్రామానికి వస్తుండగా గొందిరెడ్డిపల్లి గ్రామానికి చేరుకోగానే ఎదురుగా వచ్చిన టిప్పర్ వేగంగా ఢీకొనడంతో అక్కడికక్కడే మృతి చెందాడు. విషయం తెలుసుకున్న తల్లిదండ్రులు,మృతుని చిన్నాన్న 108పైలెట్ రాము, పిన్ని రామేశ్వరి, అన్న ప్రతాప్, వదిన, చెల్లి నిర్మల, బంధువులు సంఘటన స్థలానికి చేరుకుని కన్నీరుమున్నీయ్యారు. కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు సీఐ శ్రీహర్ష తెలిపారు.

రక్షిత నీటి వృథా..

విశాలాంధ్ర-బొమ్మనహాళ్: మండలంలోని గోవిందవాడ, కల్లు దేవనహల్లి గ్రామాలకు తాగునీరు అందించేరక్షిత మంచినీటి పైపు క లు దేవనహల్లి సమీపన వేదవతి హగరి వంతెన వద్దలీక్ అయి నీరు వృథాగా పోతుంది. చాలా రోజుల నుంచి ఏకధాటిగా పోతున్నా సిబ్బంది పట్టించుకోవడం లేదు. నీరంతా వంతెన పై నిలబడి రాకపోకల వాహనదారులకు ఇబ్బందిగా మారింది.లీకైన నీటితో వంతెన దెబ్బతినవచ్చని వాహనదారులు వాపోతున్నారు. పైపులైన్ సిబ్బందికి చెబితే మరమ్మతులు చేపడతామని చెబుతున్నారు కానీ సమస్య పరిష్కరించడం లేదని గ్రామస్తులు వాపోతున్నారు. పంచా యతీ కార్యదర్శి బాబా ఫక్రుద్దీన్ ని వివరణ కోరగా పరిశీ లించి మరమ్మతులు చేయిస్తామన్నారు.

స్వచ్ఛతపై ప్రజల బాధ్యతా పెరగాలి

విశాలాంధ్ర-విడపనకల్లు: ఏపీ ప్రభుత్వం ప్రతినెలా మూడో శనివారం నిర్వహించే స్వచ్ఛతపై ప్రజల బాధ్యతా పెరగాలని యంపిడిఓ సత్యబాబు పేర్కొన్నారు. ఈ కార్యక్రమాన్ని ప్రజల లక్ష్యం పెట్టు కోవడం పట్ల మన ఆరోగ్యాన్ని మనమే కాపాడుకునే వారవుతామన్నారు. సమాజానికి చీడ పురుగు లాంటి ప్లాస్టికును ఎటువంటి పరిస్థితులలో వాడ కూడదని ఎంపిడిఓ ప్రజలకు పిలుపు నిచ్చారు. ప్రభుత్వం నిషేదింప బడివటువంటివి వాడితే జరిమానాలు తప్పవన్నారు. శనివారం పాలితూరు గ్రామంలో జరిగిన స్వచ్ఛత కార్యక్రమంలో ఏవో భాస్కర్, సెక్రటరీ రామకృష్ణ, ఎపిఓ, టిఏ, సచివాలయం సిబ్బంది, అంగన్వాడీ వర్కర్స్,టీడీపీ నాయకులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

పరిశుభ్రమైన రాయదుర్గం కోసం కలసి పనిచేద్దాం

విశాలాంధ్ర - రాయదుర్గం: రాయదుర్గం పట్టణాన్ని పరిశుభ్రంగా ఉంచడానికి తమ వంతు బాధ్యతగా ప్రతి ఒక్కరూ పని చేయడానికి కలసి రావాలని పట్టణ ప్రజలకు శాసనసభ్యులు కాలవ శ్రీనివాసులు విజ్ఞప్తి చేశారు. రాయదుర్గం పట్టణంలోని 15వ వార్డులో శనివారం ఆయన స్వచ్ఛతహి సేవ స్వచ్ఛోత్సావ్ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా మున్సిపల్ సిబ్బందితో కలిసి పట్టణంలో చెత్త, చదారాన్ని తొలగించటంతో పాటు మొక్కలు నాటే కార్యక్రమాన్ని చేపట్టారు.ఈ కార్యక్రమంలో కొండాపురం శ్రీనివాసులు, పోరాళ్ల పురుషోత్తం, గాజుల వెంకటేశులు, బండి భారతి, ప్రశాంతి, కడ్డిపూడి మహబూబ్ బాషా,సంపత్ కుమారి, తదితరులు పాల్గొన్నారు.

హక్కులను సాధించుకుందాం..



విశాలాంధ్ర - కళ్యాణదుర్గం టౌన్ : వీఆర్ఏల సమస్యలు పరిష్కారం చేసుకునేంత వరకు విడుదలవారీగా ఉద్యమాలు చేపడతామని వీఆర్ఏల రాష్ట్ర అధ్యక్షులు ఎన్ పెద్దన్న, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గణేష్లు పేర్కొన్నారు. శనివారం వందలాది మంది వీఆర్ఏ లతో కలిసి ఆర్డీవో వసంత బాబుకు నిబంధన నాతో కూడిన వినతిపత్రం అందజేశారు. అనంతరం వారు మాట్లాడుతూ పే స్కేలు, నామినీలకు వీఆర్ఏలుగా నియమించాలి, అర్హులైన ప్రతి ఒక్కరికి ప్రమోషన్ ఇవ్వాలి, కారుణ్య నియామకాల వంటి సమస్యలు నేటికీ పరిష్కారం కాలేదని వీటిని సాధించుకోవాలంటే వీఆర్ఏలు ఏకతాటి పైకి వచ్చి పరిష్కారం కోసం విడతలవారీగా వీఆర్ఏలు ఉద్యమాలు చేస్తే తప్ప సాధించుకోలేమని వారు పేర్కొన్నారు. 22వ తారీఖున కలెక్టరేట్ ముట్టడి కార్యక్రమాన్ని విజయంతం చేసుకుందాం అన్నారు. గత ప్రభుత్వంలో ఇలాంటి కార్యక్రమం చేసినప్పుడు ఒక కేసులో 25మంది వీఆర్ఏలపై కేసులు, మరో కేసులో 38 మంది వీఆర్ఏలు నేటికీ కూటల చుట్టూ తిరుగుతున్నారని కేసులకు భయపడేది లేదని కూటమి ప్రభుత్వమైన న్యాయం చేసే విధంగా న్యాయబద్ధంగా పోరాటం చేసి న్యాయంగా వీఆర్ఏలకు రావాల్సిన హక్కులు, సాధించుకుందామని వారు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో వందలాది మంది వీఆర్ఏలు పాల్గొన్నారు.

పచ్చని చెట్లు ప్రగతికి మెట్లు

విశాలాంధ్ర-బొమ్మనహాళ్: పచ్చని చెట్లు ప్రగతికి మెట్లు అని, జీవకోటికి ప్రాణవాయువు అందించే పచ్చని చెట్లను నాటి వాటిని సంరక్షించే బాధ్యత ప్రతి ఒక్కరూ తీసుకోవాలని ఎంపీడీఓ విజయ భాస్కర్ పిలుపు నిచ్చారు. శనివారం స్వచ్ఛతా హీ సేవా కార్యక్రమంలో భాగంగా బొమ్మనహళ్లి మండలం ఉద్దేహళ్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఆవరణలో అధికారులు మొక్కలు నాటే కార్యక్రమాన్ని చేపట్టారు. కార్యక్రమంలో సర్పంచ్ కోటేశ్వర్ రెడ్డి, ఈఓఆర్డీ దేవదాసు ఏపీఓ లక్ష్మీకాంత బాయ్, పంచాయతీ కార్యదర్శులు, శివన్నఉపాధి, సచివా లయాల సిబ్బంది పాల్గొన్నారు. ప్రతి ఒక్కరూ గ్రామాన్ని పరిశుభ్రంగా ఉంచుకుంటే ఆరోగ్యంగా ఉంటారని అధికారులు అన్నారు. స్వర్ణాంధ్ర స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమంలో భాగంగా మండలంలోని 19గ్రామపంచాయతీ పరిధిలో పాఠశాల ఆవరణం, రోడ్డుకు ఇరువైపులా, ప్రభుత్వ కార్యాలయాలు, మహిళా సంఘాల సభ్యుల ఇంటింటికి, 94 చోట్ల 11100 మొక్కలు నాటడం జరిగిందన్నారు. ప్రధానోపాధ్యాయుడు ఆదిశేషు,ఉపాధిహామీ ఈసీ నాగభూషణం, తదితరులు పాల్గొన్నారు.

వైసీపీ రాష్ట్ర అడ్మిన్‌గా ఆలూరు సాంబశివరెడ్డి

విశాలాంధ్ర-శింగనమల: వైసీపీ నాయకులు ఆలూరు సాంబశివరెడ్డికి వైఎస్సార్ సీపీ రాష్ట్ర అడ్మిన్ హెడ్‌గా పదవి వచ్చిన శుభసందర్భంగా ఆయన నివాసంలో వైసీపీ రైతు సంఘం జిల్లా అధ్యక్షులు ఎన్వి నారాయణ గిరిజన సమాఖ్య రాష్ట్ర నాయకులు బాబు మర్యాదపూర్వకంగా కలిసి పుష్ప గుచ్చాలతో శాలువాలతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నిరుపేద కుటుంబంలో జన్మించి ఉన్నత శిఖరాలను అధిరోహిస్తూ మరెన్నో ఉన్నతపదవులు పొందాలని, ప్రజా సమస్యల పరిష్కారం కోసం వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ బలోపేతం కోసం నిరంతరం పాటుపడాలని ఆకాంక్షించారు.

ప్రతి ఒక్కరు ఒక మొక్క నాటండి

విశాలాంధ్ర - నార్పల : మండల పరిధిలోని బొందలవాడ గ్రామంలో ప్రతినెలా మూడవ శనివారం జరిగే స్వర్ణాంధ్ర స్వచ్ఛంద్ర కార్యక్రమంలో భాగంగా గ్రామపంచాయతీ, ఆరోగ్య ఉపకేంద్రం కార్యాలయాల్లో ఎస్‌డబ్ల్యుపిసి షెడ్డు ఆవరణంలో గ్రామ ఉపసర్పంచ్ ఆలం వెంకట నరసానాయుడు మొక్కలు నాటారు.ఎంపీటీసీ,వార్డు మెంబర్, పంచాయతీ కార్యదర్శి శ్రీనివాసులు వీఆర్వో దాదా పీర్, చంద్రాయుడు సచివాలయ సిబ్బంది, ఆరోగ్య సిబ్బంది పాల్గొన్నారు.

నగర పరిశుభ్రతలో ప్రజలు బాగస్వామ్యం పెరగాలి

విశాలాంధ్ర-అనంతపురం టౌన్: అనంతపురం నగర పరిశుభ్రతలో ప్రజలు బాగస్వామ్యం పెరిగితే సమాజం ఆరోగ్యాన్ని మంచి చేసినవారౌతామని అనంతపురం అర్బన్ ఎమ్మెల్యే దగ్గుబాటి ప్రసాద్ పేర్కొన్నారు. శనివారం ఆంధ్ర-స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడుతూ అనంతపురం నగరాన్ని ప్లాస్టిక్ రహిత నగరంగా మార్చేందుకు అన్ని చర్యలు తీసుకుంటున్నామని ఎమ్మెల్యే తెలిపారు. ఈ కార్యక్రమంలో స్వచ్ఛ ఆంధ్ర కార్పొరేషన్ డైరెక్టర్ భవానీ రవికుమార్, జిల్లా అధ్యక్షుడు వెంకట శివుడు యాదవ్, మున్సిపల్ కమిషనర్ బాలా స్వామి, ఇతర అధికారులు, సిబ్బంది, టీడీపీ నాయకులు, కార్యకర్తలు, స్థానిక ప్రజలు పాల్గొన్నారు.

విశిష్ట మహిళా ఇంజనీర్ అవార్డును అందుకున్న శోభా బిందు

విశాలాంధ్ర - జేఎన్టీయూఏ: జవహర్లాల్ నెహ్రూ సాంకేతిక విశ్వవిద్యాలయం (అనంతపురము) ఇంజినీర్స్ డే పురస్కరించుకొని విశిష్ట మహిళా ఇంజనీర్ అవార్డును అనంతపురం ఇంజినీరింగ్ కళాశాల సిఎస్ ఈ విభాగం అధ్యాపకురాలు ఆచార్య సి.శోభా బిందు ను 58వ ఇంజినీర్స్ డే సందర్భంగా విజయవాడ డాక్టర్ కే.ఎల్.రావు భవన్‌లో ఉత్తమ ఇంజినీర్స్ అవార్డును అందజేశారు. ఈ సందర్భంగా ఐఈఐ ఏపిఎస్సి చైర్మెన్ ఆచార్య ఎం.ఎల్.ఎస్.దేవకుమార్ మాట్లాడుతూ ఆచార్య శోభ బిందుకు రావడం హర్షం వ్యక్తం చేశారు. ప్రతి ఒక్కరు ఆవిష్కరణలు, క్రమ శిక్షణ, దేశానికి సేవ అనే మూడు విషయాలను గుర్తించుకోవాలని తెలిపారు. భారత రత్న సర్ మోక్ష గుండం విశ్వేశ్వరయ్య ఇంజినీర్‌గా దేశానికి చేసిన సేవలను ఈ సందర్భంగా గుర్తు చేశారు. అనంతరం అవార్డు గ్రహీతను ఉపకులపతి ఆచార్య హెచ్. సుదర్శన రావు, రిజిస్ట్రార్ ఆచార్య ఎస్.కృష్ణయ్య ఓఎస్‌డి వీసి ఆచార్య ఎన్.దేవన్న,యూనివర్సిటీ డైరెక్టర్లు, కళాశాల ప్రిన్సిపాల్ ఆచార్య పి.చెన్నారెడ్డి, వైస్ ప్రిన్సిపాల్ ఆచార్య ఎస్.వసుంధర,కళాశాల విభాగాధిపతులు, అధ్యాపకులు అభినందించారు.

తిరుపతి ట్రైన్‌ను పెద్దపల్లి వరకు ఏర్పాటు చేయండి

కేంద్ర రైల్వే సహాయ మంత్రిని కోరిన ఎమ్మెల్యే

విశాలాంధ్ర - కళ్యాణదుర్గం టౌన్ : అనంతపురం జిల్లాలోనే అత్యధికంగా వెనుకబడిన ప్రాంతం కళ్యాణదుర్గమని ఇక్కడి నుంచి ప్రస్తుతం కదిరి దేవరపల్లి వరకు ట్రైన్స్ ఆఫ్ కరీం కలగని వెనుకబడిన ప్రాంతాన్ని దృష్టిలో ఉంచుకొని పెద్దపల్లి వరకు ఏర్పాటు చేయాలని స్థానిక శాసనసభ్యులు సురేంద్రబాబు రైల్వే సహాయ మంత్రి సోమన్నను కలిసి శుక్రవారం బెంగళూరులో ఆయన కార్యాలయంలో విన్నవించారు. సానుకూలంగా స్పందించిన రైల్వే శాఖ సహాయ మంత్రి తప్పకుండా రైల్వే శాఖ అధికారులతో మాట్లాడి త్వరితగతన ఏర్పాటు చేసే విధంగా చర్యలు తీసుకుంటున్నాను అని ఎమ్మెల్యే తెలియజేశారు.

ఆరోగ్య పోషణపై మహిళలకు అవగాహన సదస్సు

విశాలాంధ్ర-తాడిపత్రి: పట్టణంలోని శ్రీనివాసపురం, ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో శనివారము ఐసిడిఎస్, ఆరోగ్యశాఖ ఆధ్వర్యంలో ఆరోగ్య పోషణపై మహిళలకు అవగాహన సదస్సు ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా సిడిపిఓ సాజిదా బేగం హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు మహిళల ఆరోగ్య, పోషణపై ప్రత్యేక చొరవ చూపుతూ రాష్ట్రీయ పోషణ మాసోత్సవ, కార్యక్రమం నిర్వహిస్తున్నారు. మహిళలు ఆరోగ్యంగా ఉంటేనే ప్రతి కుటుంబం పునాదులు బలంగా ఉంటాయని, ఆ కుటుంబం అభివృద్ధి చెందుతున్నారు.ఈ కార్యక్రమంలో బిజెపి నియోజకవర్గ ఇన్చార్జి రంగనాథ్ రెడ్డి మెడికల్ ఆఫీసర్ సయ్యద్ అంగన్వాడి సూపర్వైజర్స్ శ్రీమతి పి.ఉమాదేవి, శ్రీమతి రామలక్షుమ్మ, ప్రాజెక్టు కోఆర్డినేటర్ శ్రీమతి పల్లవి, ఆరోగ్యశాఖ సిబ్బంది, అంగన్వాడీ కార్యకర్తలు పాల్గొన్నారు.

రేపు ప్రజా సమస్యల పరిష్కార వేదిక

విశాలాంధ్ర బ్యూరో - అనంతపురం : ప్రజా సమస్యల పరిష్కార వేదిక సోమవారం నిర్వహిస్తున్నట్లు జిల్లా కలెక్టరు ఆనంద్ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. జిల్లా ప్రజలు ఈ సద్వినియోగం చేసుకోవాలని కలెక్టరు కోరారు. ఇంతకు మునుపు దాఖలు చేసిన తమ అర్జీలు ఇప్పటికీ పరిష్కారం కాకుమటే, లేదా తమ ఫిర్యాదులకు సంబంధించిన సమాచారం అందనట్లైతే తెలుసుకోవడానికి 1100నంబర్‌కు కాల్ చేయవచ్చున్నారు. కార్యక్రమం నిర్వహణ.. ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమంలో తమ వివరాలతో పాటు వారి సమస్యలకు సంబంధించి అర్జీలను అందజేయాలన్నారు. అర్జీదారులు గతంలో ఇచ్చిన అర్జీలకు సంబంధించిన స్లిప్పును తీసుకురావాలని సూచించారు.

ప్రభుత్వ కార్యాలయాల్లో ప్లాస్టిక్ నిషేధం

విశాలాంధ్ర-కళ్యాణదుర్గం: కళ్యాణదుర్గం మున్సిపాలిటీ లో స్వర్ణాంధ్ర -స్వచ్ఛ ఆంధ్రలో బాగంగా అన్ని ప్రభుత్వ కార్యాలయాల్లో ప్లాస్టిక్ నిషేధం పాటిస్తున్నట్లు కమిషనర్ వంశీ కృష్ణ ప్రసాద్ శనివారం పేర్కొన్నారు. కళ్యాణదుర్గ మున్సిపాలిటీ పరిధిలో అంచెలంచలుగా ప్లాస్టికును నిర్మూలిస్తున్నామని, గతంలో హొటల్స్‌లో, దుకాణాలలో ప్లాస్టిక్ కవర్లను నిషేధించి చర్యలు తీసుకున్నామని, నేటి నుండి ప్రభుత్వ కార్యాలయాల్లో కూడా ప్లాస్టిక్‌ను నిషేధిస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆర్డిఓ వసంత బాబు , డీఎస్పీ రవి బాబు, సీఐ యువరాజు, కృషి విజ్ఞాన కేంద్ర అధికారులు, మున్సిపల్ డిఈ శ్రీకాంత్ బాబు, శానిటరీ ఇన్స్పెక్టర్ అలీ ఖాన్, హెల్త్ ఇన్స్పెక్టర్లు తిప్పేస్వామి, మంజునాథ్, సచివాలయ సిబ్బంది, మునిసిపల్ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

మొక్కలు నాటి పర్యావరణాన్ని కాపాడుకుందాం

విశాలాంధ్ర-బెలుగుప్ప: ప్రతి ఒక్కరూ మొక్కలు నాటి పర్యావరణాన్ని కాపాడే కాపాడేందుకు కృషి చేయాలని తెలిపారు. మండల పరిధిలోని తగ్గుపర్తి గ్రామంలో జిల్లా పరిషత్తు పాఠశాల ఆవరణలో శనివారం స్వర్ణాంధ్ర స్వచ్ఛ ఆంధ్ర కార్యక్ర మంలో భాగంగా సర్పంచు దగ్గర మౌనిక ఆధ్వర్యంలో మొక్కలు నాటే కార్యక్రమం చేపట్టారు. వారు మాట్లాడుతూ కాలుష్యానికి దూరమై మంచి గాలి పీల్చడం వల్ల మనం ఎంత ఆరోగ్యంగా ఉంటామని తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ సింగిల్ విండో అధ్యక్షుడు వెంకట నాయుడు,ఏపీవో మురళీకృష్ణ, పంచాయతీ , ఆరోగ్య సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

స్వచ్ఛ బొమ్మనహాళ్‌కు సహకరించాలి

విశాలాంధ్ర-బొమ్మనహాళ్: స్వర్ణాంధ్ర స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమంలో భాగంగా స్వచ్ఛ బొమ్మనహల్ కార్యక్రమంలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు అయ్యి స్వచ్ఛత మండలంగా రూపొందించేందుకు ప్రజలు తోడ్పాటు అందించాలని బొమ్మనహళ్ తాసిల్దార్ మునివేలు పిలుపునిచ్చారు. శనివారం బొమ్మనహళ్ తాసిల్దార్ కార్యాలయ ఆవరణంలో స్వచ్ఛతా హీ సేవ కార్యక్రమాన్ని అమలు చేశారు. కార్యక్రమంలో భాగంగా తాసిల్దార్ మునివేలుచీపురు చేతబట్టి పరిసరాలను శుభ్రం చేశారు. తాసిల్దార్ మునివేలుమాట్లా డుతూ గాంధీ జయంతి అక్టోబర్ 2 వరకు రాయదు ర్గంలో స్వచ్ఛతా హీసేవ కార్యక్రమం జరుగుతుందన్నారు. పరిసరాలను శుభ్రంగా ఉంచుకో వాలని, చెత్త రహిత సమాజంగా తీర్చిదిద్దాలని, చెత్తను కాలువల్లో పారవేయకుండా పారిశుద్ధ్య కార్మికులకు అందజేయాలన్నారు.తడి,పొడి చెత్తలను వేర్వే రుగా అందించాలన్నారు. కార్యాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

స్వచ్ఛ గ్రామాలుగా తీర్చిదిద్దుదాం

విశాలాంధ్ర-శెట్టూరు: స్వర్ణాంధ్ర స్వచ్ఛ్ ఆంధ్రలో భాగంగా శనివారం మండల కేంద్రంలో జడ్పీ ఉన్నత పాఠశాల విద్యార్థులు మండల స్థాయి అధికారులతో కలిసి స్వర్ణాంధ్ర - స్వచ్ఛ ఆంధ్ర ర్యాలీ కార్యక్రమం నిర్వహించారు ఎంపీడీవో జిలాన్ భాష, స్థానిక సర్పంచ్ కుమార్ హాజరయ్యారు వారు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రతినెల మూడవ శనివారాన్ని స్వచ్ఛ్ ఆంధ్ర-స్వర్ణాంధ్రగా పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకోవాలని ప్రతి ఒక్కరి బాధ్యతగా ప్రతి ఇంటి దగ్గర మొక్కలు నాటాలని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఈఓఆర్‌డి రఘురామారావు ఎంఈఓ శ్రీధర్, మండల పార్టీ కన్వీనర్ టిఆర్ తిప్పేస్వామి, మాజీ జెడ్పిటిసి గురు ప్రసాద్ ,తదితరులు పాల్గొన్నారు.

యాడికిలో స్వర్ణాంధ్ర.. స్వచ్ఛంధ్ర

విశాలాంధ్ర-యాడికి: మండల కేంద్రంలో స్వర్ణాంధ్ర స్వచ్ఛంధ్ర, కార్యక్రమంలో భాగంగా శనివారం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, ఆవరణంలో ప్రధాన రహదారి ఇరువైపులా తహసిల్దార్ ప్రతాపరెడ్డి టిడిపి మండల కన్వీనర్ రుద్రమ నాయుడు ఈ ఓ ఆర్ డి శశికళ ఆధ్వర్యంలో మొక్కలు నాటారు. ఈ సందర్భంగా ప్రతాపరెడ్డి మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ మొక్కలు నాటి వాతావరణ కాలుష్యం నుండి పర్యావరణాన్ని కాపాడాలన్నారు. ఈ కార్యక్రమంలో విజన్ స్కూల్ విద్యాసంస్థల అధినేత విశ్వనాథ్ పీపుల్స్ హ్యూమన్ రైట్స్ రాష్ట్ర అధ్యక్షుడు గుండా నారాయణస్వామి బీసీ సెల్ మండల కన్వీనర్ తిరంపురం నీలకంఠ, టిడిపి టౌన్ ప్రసిడెంట్ వెలిగండ్ల ఆదినారాయణ, గండికోట లక్ష్మణ్, బద్దెల రాముడు ఏ ఓ నాగేశ్వర రెడ్డి, ఆర్ఐ కిష్టప్ప పాఠశాల హెచ్ఎం సీతారాం పాల్గొన్నారు.

ప్రభుత్వ ఐటిఐ కళాశాలలో స్నాతకోత్సవం

విశాలాంధ్ర-ఉరవకొండ: ప్రభుత్వ పారిశ్రామిక శిక్షణ సంస్థ యందు శనివారం కళాశాల ప్రిన్సిపల్ రవీంద్ర కుమార్ అధ్యక్షతన స్నాతకోత్సవం కార్యక్రమాన్ని నిర్వహించారు. ముఖ్యఅతిథి ఉరవకొండ ప్రభుత్వం పాలిటెక్నిక్ కళాశాల ప్రిన్సిపాల్ అశ్రాఫ్అలీ, హొండా షోరూం మేనేజర్ మోహన్ రెడ్డి హాజరయ్యారు. ఈ సందర్భంగా 2025 సంవత్సరం ఉత్తీర్ణత సాధించిన శిక్షణార్థులకు ట్రేడ్‌ల ప్రకారం మొదట, ద్వితీయ, తృతీయ స్థానాల్లో ఉత్తీర్ణత సాధించిన వారికి పథకాలు, ధృవపత్రాలు అతిథుల చేతుల మీదుగా పంపిణీ చేశారు. ఐటిఐ సిబ్బంది మెహబూబి, దుర్గ ప్రసాద్, తిరుపతయ్య, రవి కుమార్, విజయ్ కుమార్, శ్రీనివాసులు, రామాంజనేయులు, చంద్ర శేఖర్, శ్రీ రేఖ పాల్గొన్నారు.

ప్రతి ఒక్కరూ మొక్కలు నాటాలి

విశాలాంధ్ర-కణేకల్లు: పోషణ్ మాసోత్సవాల కార్యక్రమంలో భాగంగా సిడిపిఓ నాగమణి కనేకల్ మండలం పరిధిలోని లొని బెనకల్ గ్రామాలలో నిర్వహించారు. గ్రామంలో స్వర్ణాంధ్ర స్వచ్ఛంద్ర కార్యక్రమంలో కూడా మొక్కలు నాటారు. కార్యక్రమంలో భాగంగా ప్రీస్కూల్ పిల్లలకు అపార్ ఐడి క్రియేషన్, చేయుట గురించి పిల్లల తల్లిదండ్రులకు అపార్ ఐడి గురించి తెలిపారు.సెక్టర్ సూపర్వైజర్,జి,శాంతకుమారి, తిరుపాల్ భాయ్, ఈశ్వరమ్మ, బిపిసి వెంకటరంగయ్య పాల్గొన్నారు.

మీనుగ ఆనంద్ కనబడుటలేదు

విశాలాంధ్ర-కూడేరు: మండల పరిధిలోని ఇప్పేరు గ్రామపంచాయతీ పరిధిలోని పి.నాగిరెడ్డిపల్లి గ్రామ నివాసి మీనుగా ఆనంద్ (40), గత నాలుగు రోజుల నుండి ఇంటి నుండి 17వ తేదీ బయలుదేరి వెళ్లాడని తిరిగి ఇంతవరకు సొంత ఊరికి గాని బంధువుల గ్రామాలకు గాని తిరిగి రాలేదని వారి బంధువులు భార్య, కూడేరు పోలీస్ స్టేషన్ నందు సిఐ రాజుకు కంప్లైంట్ చేయడంతో మిస్సింగ్ కేసు నమోదు చేసినట్లు సిఐ రాజు విలేకరులు తెలిపారు. అతని కలర్ నల్లగా ఉంటాడని, హైట్ 5.5గా తెలిపారు. ఆచూకీ తెలిసినవారు 7799668859, 9959656932, 9515529282 ఈ నెంబర్లకు ఫోన్ చేసి తెలపగలరని ఆనంద్ బంధువులు వారి స్నేహితులు కోరుతున్నారు.

మొక్కలు నాటి పర్యావరణాన్ని కాపాడండి

విశాలాంధ్ర-యాడికి: మండల కేంద్రంలోని జడ్పీ హైస్కూల్ ఆవరణంలో శనివారం స్వర్ణ ఆంధ్ర స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమానికి శనివారం ముఖ్య అతిథిగా ఎంపీపీ బొంబాయి ఉమాదేవి హాజరై మొక్కలు నాటారు. ఉమాదేవి మాట్లాడుతూ మొక్కలు నాటి పర్యావరణాన్ని కాపాడాలన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ పండు అనురాధ, ఈ ఓ ఆర్ డి శశికళ ఎంపీటీసీ సభ్యులు బొంబాయి బ్రదర్ వెంకటనాయుడు, ఏ ఓ నాగేశ్వర రెడ్డి, హెచ్ఎం సీతారాం ఉపాధ్యాయులు శ్రీనివాస యాదవ్ పాల్గొన్నారు.

మరిన్ని వార్తలు E-PAPERలో

విశాలాంధ్ర శ్రీ సత్యసాయి
www.visalaandhra.com
కర్నూలు, ఆదివారం 21, సెప్టెంబర్ 2025

కోటి మొక్కలను నాటడమే లక్ష్యం : కలెక్టర్

విశాలాంధ్ర-ధర్మవరం : ప్రజలందరూ పర్యావరణ పట్ల బాధ్యతగా ఉండాలని, ఈ సంవత్సరంలో కోటి మొక్కలను నాటడమే లక్ష్యము అని పుట్టపర్తి జిల్లా కలెక్టర్ శ్యాంప్రసాద్ తెలిపారు. ఈ సందర్భంగా హిందూపూర్ రోడ్డు, ఎర్రగుంట బ్రిడ్జ్ అవతల గల రోడ్డు సమీపంలో స్వయంగా జిల్లా కలెక్టర్ మొక్కలను నాటారు. అనంతరం ఆర్డిఓ మహేష్, ఇంచార్జ్ మున్సిపల్ కమిషనర్ సాయి కృష్ణ మొక్కలను నాటారు. అనంతరం వారు మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకున్న స్వర్ణాంధ్ర-స్వచ్ఛాంధ్ర కార్యక్రమంలో భాగంగా నేడు ధర్మవరం మున్సిపాలిటీలో మొక్కలు నాటే కార్యక్రమాన్ని ప్రారంభించడం నాకేంతో సంతోషంగా ఉందని తెలిపారు. పట్టణ గ్రామీణ ప్రాంతాలలో ప్రతి మూడవ శనివారం పచ్చదనం పరిశుభ్రత కార్యక్రమాన్ని నిర్వహిస్తూ జిల్లాను ముందడుగు లో ఉండే విధంగా ప్రజలందరూ కృషి చేయాలని తెలిపారు. ప్రతి వ్యక్తి పర్యావరణ పట్ల బాధ్యతగా ఉండటంతో పాటు మొక్కలను నాటి వాటి సంరక్షణ బాధ్యత చేపట్టాలని తెలిపారు. అప్పుడే ఆరోగ్యంతో పాటు ఆనందంగా ఉండడం జరుగుతుందని తెలిపారు. జిల్లా వ్యాప్తంగా పాఠశాలలు, ఇండ్లు, ప్రభుత్వ కార్యాలయాలు, అనుకూలమైన ప్రాంతాలలో కూడా మొక్కలను నాటుతూ సంరక్షించుకునే బాధ్యత కూడా స్వీకరించాలని తెలిపారు. ఇప్పటికే 15లక్షల మొక్కలు ఫారెస్ట్ కేంద్రంలో ఉన్నాయని, వీటిని తగినచోట నాటాలని తెలిపారు. అంతేకాకుండా ప్రస్తుతం చెట్లను నరకడం కూడా చట్టరీత్యా నేరమని, అలాంటి వారి పైన కచ్చితంగా కఠిన చర్యలు తీసుకోవడంతో పాటు కేసులు కూడా నమోదు చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో శానిటరీ ఇన్స్పెక్టర్లు, టిపిఆర్ఓ విజయభాస్కర్, టిపిఓ అలివేలమ్మ, మున్సిపల్ డీఈ వీరేష్, అటవీ శాఖ అధికారులు మల్లికార్జున, ఆక్కులప్ప, పుల్లప్ప, గిరీష్, సచివాలయ ఉద్యోగులు, సి ఎస్ డి టి ఈశ్వరయ్య తదితరులు పాల్గొన్నారు.

తోలుబొమ్మలాట కళాకారుడిని అభినందించిన కలెక్టర్

విశాలాంధ్ర-ధర్మవరం: మండల పరిధిలోని నిమ్మలకుంటలో గల జాతీయ అవార్డు గ్రహీత దలవాయి చలపతిని శ్రీ సత్యసాయి జిల్లా కలెక్టర్ శ్యాంప్రసాద్ అభినందించారు. ఈ సందర్భంగా వారు తొలుత నిమ్మలకుంటలోని ఎండోమెంట్ పొలమును వారు పరిశీలించారు. వర్షపు నీరును నిల్వ చేస్తూ 12 సంవత్సరాలుగా 20 ఎకరాలలో చింత చెట్లు పెంపుదల పట్ల వారు సంతోషాన్ని వ్యక్తం చేశారు. అనంతరం దలవాయి చలపతి స్వగృహానికి స్వయంగా జిల్లా కలెక్టర్ శ్యాం ప్రసాద్ తో పాటు ఆర్డీవో మహేష్ వెళ్లడం జరిగింది. ఈ సందర్భంగా దళవాయి చలపతి తోలుబొమ్మలాట కళాకారుడిగా చేసిన సేవలను వారు స్వయంగా తెలుసుకొని, అభినందించారు. తోలుబొమ్మలాటకు కావలసిన అనేక చిత్రాలను వారు చూసి ఆశ్చర్యానికి గురయ్యారు. ఇటువంటి ప్రతిభా కలిగిన దలవాయి చలపతి ధర్మవరం మండలంలో ఉండడం నిజంగా శుభ సూచకమన్నారు. రాష్ట్ర, జిల్లా, జాతీయ స్థాయిలో ఉత్తమ అవార్డులను పొంది జిల్లాకు మంచి గుర్తింపు తేవడం గర్వించదగ్గ విషయమని తెలిపారు. అనంతరం తోలుబొమ్మలాట గూర్చి కొన్ని విషయాలను కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. అనంతరం మీ ఉపాధిని మరింత మెరుగుపరిచేందుకు ప్రభుత్వంతో చర్చించడం జరుగుతుందని వారు హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఆర్డీవో తో పాటు సిఎస్డిటి ఈశ్వరయ్య పాల్గొన్నారు.

ప్రజలకు వైద్య సేవలు అందేలా కృషి చేయాలి..

జిల్లా కలెక్టర్ శ్యాంప్రసాద్

ప్రజలకు వైద్య సేవలు అందేలా కృషి చేయాలని శ్రీ సత్యసాయి జిల్లా కలెక్టర్ శ్యాం ప్రసాద్ పేర్కొన్నారు. ఈ సందర్భంగా ధర్మవరం మండల పరిధిలోని నిమ్మలకుంట గ్రామంలో గల ఆయుష్మాన్ భారత్ హెల్త్ సెంటర్ ను వారు ఆకస్మికంగా తనిఖీ చేశారు. అక్కడ ఒక ఆశా కార్యకర్త తప్ప ఎవరు లేకపోవడంతో, డాక్టరు ఎక్కడ వెళ్లారు. మిగిలిన సిబ్బంది ఎక్కడికి వెళ్లారు అని అడిగారు. ఆశా కార్యకర్త పొంతనలేని సమాధానం చెప్పడంతో సున్నితంగా మందలించారు. ఆసుపత్రి సిబ్బంది బయటికి వెళ్లినప్పుడు సమాచారాన్ని బయట ఓ నోటీసు ద్వారా ప్రజలకు తెలియజేసేలా ఉండాలని సూచించారు. అనంతరం అక్కడ గల అపరిశుభ్రత పట్ల కలెక్టర్ అసహనానికి గురయ్యారు. పరిశుభ్రత పాటిస్తూ, గ్రామ ప్రజలకు మెరుగైన వైద్య సేవలను అందించాలని వారు సూచించారు. ఈ కార్యక్రమంలో ఆర్డీవో మహేష్ తదితరులు పాల్గొన్నారు.

పర్యావరణ పరిరక్షణకు విరివిగా మొక్కలు నాటాలి

విశాలాంధ్ర-పుట్టపర్తి : పర్యావరణ పరిరక్షణకు విరివిగా మొక్కలు నాటాలని జూనియర్ సివిల్ జడ్జి ముజీబ్ పసపల సయ్యద్ పిలుపునిచ్చారు. శనివారం మండల న్యాయ సేవాధికారసంస్థ (ఏంఎల్ఎస్‌సి) ఆధ్వర్యంలో జూనియర్ సివిల్ జడ్జి కోర్టు ప్రాంగణంలో వనమోహోత్సవం కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా కోర్టు ప్రాంగణంలో జూనియర్ సివిల్ జడ్జి ముజీబ్ పసపల సయ్యద్ మొక్కలు నాటి పర్యావరణ ప్రాముఖ్యతను వివరించారు. ఈ కార్యక్రమంలో పుట్టపర్తి ఆర్డీఓ సువర్ణ, తహసీల్దార్ కళ్యాణచక్రవర్తి, పుట్టపర్తి బార్ అసోసియేషన్ అధ్యక్షులు కత్తి గంగిరెడ్డి, న్యాయవాదులు అథావుర్ రహమాన్ ,లెక్కల యదుభూషణ్, సిబ్బంది పాల్గొన్నారు.

ఘనంగా గురజాడ అప్పారావు జయంతి వేడుకలు

విశాలాంధ్ర-ధర్మవరం: భారత విద్యార్థి ఫెడరేషన్, జన విజ్ఞాన వేదిక, ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ ఆధ్వర్యంలో స్థానిక శ్రీ వివేకానంద డిగ్రీ కళాశాలలో ప్రముఖ కవి అభ్యుదయవాది ప్రముఖ సంఘ సంస్కర్త గురజాడ అప్పారావు 163 జయంతి సందర్భంగా ఘనంగా నివాళు లర్పించ జరిగింది. ముఖ్య అతిథులుగా ధర్మవరం టూ టౌన్ సిఐ రెడ్డప్ప, జన విజ్ఞాన వేదిక రాష్ట్ర కార్యదర్శి డాక్టర్ ఆదిశేషు విశ్రాంతి లెక్చరర్ కృష్ణయ్య కళాశాల ప్రిన్సిపల్ హర్ష వర్ధన్ , ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి నామాల నాగార్జున పాల్గొని సందేశమిచ్చారు. కళాశాల ఏవో రమేష్ , ఎస్ఎఫ్ఐ పట్టణ అధ్యక్ష కార్యదర్శులు అమన్, శ్రీనాథ్, బాలాజీ,అఖిల్, ఇమాన్యుయల్ కళాశాల సిబ్బంది పాల్గొన్నారు.

జంక్ పుడ్‌కు దూరంగా ఉండాలి

విశాలాంధ్ర-ముదిగుబ్బ: విద్యార్థులు సెల్ఫోన్ వాడకానికి, జంక్ ఫుడ్ తినకుండా ఈ రెండింటికి దూరంగా ఉండాలని ప్రముఖ మోటివేషన్ స్పీకర్, విద్యావేత్త వాసిరెడ్డి అమర్నాథ్ అన్నారు. స్థానిక వెంకటేశ్వర ఫంక్షన్ హాల్ లో శనివారం శ్రీ.పి.వి.స్ ఇంగ్లీష్ మీడియం హైస్కూల్ ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో విద్యార్థులు సెల్ఫోన్ వాడకం, జంక్ ఫుడ్ తినడం వలన కలిగే అనర్థాలపై వాసిరెడ్డి అమర్నాథ్ సెమినార్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సెల్ఫోన్ వాడకం వల్ల విద్యార్థులు చదువులో వెనకబడిపోవడం, శారీరక, మానసిక రుగ్మతలు ప్రత్యేకంగా నేరప్రవృత్తి పెరిగిపోతుందన్నారు. బాలమిత్ర' కార్యక్రమం పేరిట జరిగిన ఈ సెమినార్‌లో పి.వియస్ చైర్మన్ పి.వి.నాయుడు, ప్రిన్సిపల్ మనీషా, ఉపాధ్యాయులు, విద్యార్థులు, వారి తల్లిదండ్రులు పాల్గొన్నారు.

కుటుంబానికి ఆర్థిక సాయం

విశాలాంధ్ర-ధర్మవరం: పట్టణంలోని కేతిరెడ్డి కాలనీలో కానాల రామాంజనేయులు కుమారుడు కానాల హరీష్ ఈనెల 19వ తేదీ సాయంత్రం మృతి చెందాడు. ఈ సందర్భంగా శ్రీ పద్మశాలీయ బహూత్తమ సంఘం అధ్యక్షులు పుత్త రుద్రయ్య, కార్యదర్శి మెటికల బాల కుళ్లాయప్ప, ఉపాధ్యక్షులు జింక నాగభూషణం కోశాధికారి వాడుకల భాస్కర్, సహాయ కార్యదర్శి పోలంకి వెంకటరామయ్య పొలంకి లక్ష్మీనారాయణ వారి స్వగృహానికి వెళ్లి సంఘం తరఫున రూ.10వేల116 నగదును కుటుంబానికి శనివారం అందజేశారు. భూదారపు శ్రీనివాసులు తోపాటు సభ్యులు పాల్గొన్నారు.

రోటరీ క్లబ్ సౌజన్యంతో సిమెంట్ కుర్చీలు ఏర్పాటు

విశాలాంధ్ర - హిందూపురం : పట్టణంలోని ఎం.జి.ఎం.క్రీడా మైదానం నందు ఆరోగ్యం కోసం నడిచే పాదచారుల సౌకార్యార్థం మునిసిపల్ చైర్మన్ డి.ఇ.రమేష్, మునిసిపల్ కమీషనర్ మల్లికార్జున్ సహకారంతో పాదచారులు కూర్చొని సేదతీరేందుకు గాను శనివారం ఎంజీఎం క్రీడా మైదానంలో రోటరీ క్లబ్ సౌజన్యంతో ఐదు సిమెంట్ కుర్చీ బల్లలు ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో డిఎస్పి. మహేష్ ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభించారు. కుర్చీల ఏర్పాటుకు రొటరీ సభ్యులు విద్యుత్ శాఖ విశ్రాంతి ఉద్యోగి నారాయణ, బిఎస్ఎన్ఎల్ విశ్రాంతి ఉద్యోగి శివయ్య, రేవురు అరుణ్ కుమార్, పోస్టల్ శ్రీనివాసులు, నంబూరి సుమంత్ లు కుర్చీల కోసం దాతృత్వం వహించారు. రోటరీ సభ్యులు వరదరాజులు,రంగారావు, ఆదినారాయణ, తిమ్మారెడ్డి, రమేష్, గోపాలకృష్ణ,రాయల్ గోపాల్, వెంకట్ రమణ, బద్రీనాథ్, ఆనంద్, విజయ్ కుమార్, గిరిధర్, శివ ప్రసాద్, విద్య పాల్గొన్నారు.

మరమ్మత్తులకు నోచుకోని చెరువు మరవ కట్ట

విశాలాంధ్ర-నంబులపూలకుంట: మండల పరిధిలోని ఎన్ పి కుంట పెద్ద చెరువు, వంకమద్ది చెరువు,దేవర చెరువు మరవ కట్టలు తెగిపోయి సంవత్సరాలు గడుస్తున్నాయి. రైతు బాగుపడే వ్యవసాయానికి చెరువులు ప్రధాన ఆధారంగా నిలుస్తాయి. వర్షాల సమయంలో నీరు నిల్వ చేసి పంటలకు జీవనాడిలా మారే ఈ చెరువులు ప్రస్తుతం పాడైపోయి ఉన్నాయి. చెరువుల కట్టలు,మరవలు మరమ్మత్తులకు నోచుకోకపో వడంతో పగుళ్లు, చెమ్మగిల్లడం, వర్షపు ప్రవాహానికి కొట్టుకుపోవడం వంటి సమస్యలు తలెత్తుతున్నాయి. చెరువుల మరవలు బలహీనపడ టంతో నీరు నిల్వ లేకుండా వృధాగా పోతున్నాయని గ్రామస్తులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.ఫలితంగా రైతులు ఇరిగేషన్ నీరు కోల్పోతూ బోరులపై ఆధారపడాల్సిన పరిస్థితి ఏర్పడుతోంది.వందలాది ఎకరాలకు సేద్యానికి అనువైన చెరువులు, నిర్లక్ష్యం కారణంగా క్రమంగా పనికిరాని స్థితికి చేరుతున్నాయి. ప్రభుత్వం పలు పథకాల కింద చెరువుల సంరక్షణకు నిధులు కేటాయించినప్పటికీ, చాలా వరకు పనులు అమలు కావడం లేదు.గ్రామీణ ఆర్థిక వ్యవస్థకు ప్రాణాధారంగా నిలిచే చెరువులను కాపాడాలంటే, మరవలు,కట్టలను బలపర్చే మరమ్మత్తులు తక్షణమే చేపట్టాలని ప్రజలు డిమాండ్ చేస్తున్నారు.

పర్టిలైజర్ గోడౌన్ ఆకస్మికంగా తనిఖీ

విశాలాంధ్ర -నల్లమాడ: మండల పరిధిలోని రెడ్డి పల్లి గ్రామంలోని సంధ్య పర్టిలైజర్ షాపు, గోడౌన్‌ను శనివారం శ్రీ సత్యసాయి జిల్లా జాయింట్ కలెక్టర్ అభిషేక్ కుమార్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా సంధ్య ఫర్టిలైజర్ షాపులో వున్న నిల్వ ఉంచిన ఎరువులను పరిశీలించారు. మండలానికి ఎంత యూరియా వచ్చిందని అధికారులతో వివరాలను తెలుసుకున్నారు. అనంతరం ఈపంట నమోదు ప్రక్రియ వివరాలను తెలుసుకున్నారు. రెడ్డిపల్లి రెవిన్యూ గ్రామంలో రైతు పాపిరెడ్డి వేరు శనగ పొలంలో నిర్వహించిన ఈపంట నమోదు కార్యక్రమంలో పాల్గొన్నారు. మండల వ్యవసాయ అధికారి అబ్దుల్ హాక్, తహసీల్దార్ రంగనాయకులు, విఏఏలు షానవాజ్,విఆర్ఓ సోమశేఖర్, ఎంపిఈఓలు సిబ్బంది పాల్గొన్నారు.

ప్రతిభ కనబరిచిన సాధన పాఠశాల విద్యార్థులు

విశాలాంధ్ర-ధర్మవరం: ఈనెల 15వ తేదీన అనంతపురం పట్టణంలోని లలిత కళా పరిషత్ వేదిక నందు జానపద మహా బృంద నృత్యం దాదాపుగా 2000 మంది శిష్య బృందంతో అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ధర్మవరం పట్టణంకి చెందినటువంటి చందు డాన్స్ అకాడమీ వారి శిష్య బృందం పాల్గొన్నారు. ముఖ్య అతిథులుగా తెలుగు బుక్ ఆఫ్ రికార్డ్ వారు ,వండర్ బుక్ ఆఫ్ రికార్డ్ వారు మిరాకిల్ బుక్ ఆఫ్ రికార్డ్ వారు విచ్చేయడం జరిగింది. ఈ కార్యక్రమం నందు నృత్యం చేసినటువంటి చిన్నారులు అందరికీ కూడా తెలుగు బుక్ ఆఫ్ రికార్డ్ ,వండర్ బుక్ ఆఫ్ రికార్డ్ ,మిరాకిల్ బుక్ ఆఫ్ రికార్డ్, రంగస్థల సకలవృత్తి కళాకారుల సంక్షేమ సంఘం వారి సర్టిఫికెట్ అందజేశారు. ఈ సందర్భంగా సాధన స్కూల్ కరస్పాండెంట్ ఎన్ సీతాపతిరావు డాన్స్ మాస్టర్ చంద్రశేఖర్ విజేతలను అభినందన శుభాకాంక్షలు తెలియజేశారు. మా పాఠశాలలో చదువుతోపాటు పట్ల సాంస్కృతిక కార్యక్రమాలులో కూడా ప్రతిభ కనబరచడం పట్ల వారు సంతోషాన్ని వ్యక్తం చేశారు.

పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలి

విశాలాంధ్ర - కొత్తచెరువు : మండలం పరిధిలోని కొడపగానిపల్లి గ్రామంలో స్వచ్ఛంద్ర-స్వర్ణాంధ్ర కార్యక్రమంను శనివారం స్వచ్ఛభారత్ సిబ్బంది, సచివాలయ ఉద్యోగులు ఘనంగా నిర్వహించారు. అనంతరం స్వచ్ఛభారత్ సిబ్బంది స్వచ్ఛ ఆంధ్ర స్వర్ణాంధ్ర కార్యక్రమం యొక్క ఆవశ్యకతను ప్రజలకు వివరించారు. పంచాయతీ కార్యదర్శులు, సాయినాథ్, రెడ్డమ్మ, ఆర్డబ్ల్యూఎస్ ఏఈ ఓబులేసు, రూరల్ ఇంటిగ్రేటెడ్ అండ్ సోషల్ ఎడ్యుకేషన్ సొసైటీ అధ్యక్షులు నారాయణరెడ్డి, స్వచ్ఛ భారత్ డిస్టిక్ కన్సల్టెంట్ శ్రీనివాసులు, స్వచ్ఛభారత్ ఎంఆర్పి రామాంజనేయులు, జిల్లా పరిషత్ పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు, ఎంపీడీవో నటరాజ్ తదితరులు పాల్గొన్నారు.

వీఆర్‌ఏల సమస్యలు వెంటనే పరిష్కరించాలి

విశాలాంధ్ర-ధర్మవరం: ప్రభుత్వం విఆర్ఏల సమస్యలను వెంటనే పరిష్కరించాలని ధర్మవరం నియోజకవర్గ సిపిఐ కార్యదర్శి మధు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా విఆర్ఏలు వారి సమస్యల పైన నిరాహార దీక్షలు చేపట్టారు. అని,శ్రీ సత్య సాయి జిల్లా ధర్మవరం పట్టణంలో మూడవ రోజు వారి దీక్షకు మద్దతుగా ఏఐటియుసి, కార్మిక సంఘం,సిపిఐ ఆధ్వర్యంలో ఆర్డీవో కార్యాలయం దగ్గర వారికి సంఘీభావం తెలిపారు. వీఆర్ఏలు తమ సమస్యల సాధనలో భాగంగా రాష్ట్ర వ్యాప్తంగా మూడు రోజులపాటు చేపడుతున్న నిరాహార దీక్ష కార్యక్రమంలో వీఆర్ఏలు వారు ఎదుర్కొంటున్న సమస్యలను ఎన్డీఏ ప్రభుత్వం తక్షణమే పరిష్కరించాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో ఈనెల 22వ తేదీ వీఆర్ఏలు రాష్ట్ర వ్యాప్తంగా జిల్లాల్లో వారు పెద్ద ఎత్తున కలెక్టరేట్ల ముట్టడి కార్యక్రమాన్ని నిర్వహిస్తారని తెలిపారు. ఈ కార్యక్రమంలో సిపిఐ పట్టణ కార్యదర్శి పూల శెట్టి రవి కుమార్ చేనేత కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి బుడగ వెంకటనారాయణ, సిపిఐ పట్టణ సహాయ కార్యదర్శి శ్రీనివాసులు, మహిళా సమైక్య లీడర్స్ లలితమ్మ, లింగమ్మ, ఈరమ్మ,ప్లంబర్స్ అండ్ ఎలక్ట్రిషన్ కార్మిక సంఘం అధ్యక్షులు గోవిందరాజులు, ఆదినారాయణ,బత్తలపల్లి మండలం వ్యవసాయ కార్మిక సంఘం నాయకులు సన్న పెద్దన్న, నాగభూషణ తదితరులు పాల్గొన్నారు.

స్కోచ్ అవార్డు అందుకున్న మంత్రి సవిత

విశాలాంధ్ర-పెనుకొండ: న్యూఢిల్లీలోని సిల్వర్ ఓక్ కన్వెన్షన్ హాల్‌లో జరిగిన స్కోచ్ అవార్డుల ప్రధానోత్సవంలో బీసీ నిరుద్యోగ యువత పోటీ పరీక్షలకు ఉచిత శిక్షణ అందజేసినందుకు గాను సోషల్ జస్టిల్ సెక్యూరిటీ విభాగంలో ఆంధ్రప్రదేశ్ కు బంగారు స్కోచ్ అవార్డు లభించింది. స్కోచ్ అవార్డుల కమిటీ చైర్మన్ సమీర్ కొచ్చార్, ప్రధాని నరేంద్రమోడి,ఆర్థిక సలహాదారు మహేందర్ దేవ్,చేతుల మీదుగా రాష్ట్ర బీసీ సంక్షేమ శాఖ మంత్రి ఎస్.సవిత శనివారం అవార్డు స్వీకరించారు. ఈ సందర్భంగా మంత్రి సవిత ప్రసంగిస్తూ, సీఎం చంద్రబాబు దిశా నిర్దేశంలో బీసీ నిరుద్యోగ యువతకు పోటీ పరీక్షలకు ఉచిత శిక్షణ అందజేశామన్నారు. ఈ కార్యక్రమంలో కార్యదర్శి ఎస్.సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

25న రణభేరిని జయప్రదం చేయండి

విశాలాంధ్ర-అమడగూరు: ఆంధ్రప్రదేశ్ ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ ఆధ్వర్యంలో ఈనెల 25వ తేదీన గుంటూరులో జరిగే రణభేరి భారీ ర్యాలీ, బహిరంగ సభ గోడ పత్రికలను శనివారం మండల కేంద్రంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాల ఆవరణంలో జిల్లా కార్యదర్శి వై వి సుబ్బారెడ్డి, మండల అధ్యక్షుడు ఖాజాపీర్, హెచ్ఎం రమణారెడ్డి,ఆధ్వర్యంలో విడుదల చేశారు. ఈ కార్యక్రమంలోయుటిఎఫ్ నాయకులు రమేష్ ఉమాపతి,ఆజం,ఖాజా వలి,నిర్మల దేవ కుమారి,సునీత, ప్రత్యూష, సూర్యనారాయణ రెడ్డి,లక్ష్మీపతి వేమ నారాయణఉపాధ్యాయులు పాల్గొన్నారు.

పౌష్టికాహార మాసోత్సవం

విశాలాంధ్ర-చిలమత్తూరు: చిలమత్తూరు మండలం పరిధిలోగల దేమకేతేపల్లి సెక్టర్ గాద్రాలపల్లి అంగన్వాడి సెంటర్లో పౌష్టికాహార మాసోత్సవ కార్యక్రమం సిడిపిఓ వరలక్ష్మి ఆదేశాల మేరకు సూపర్వైజర్ సునీత భాయ్ ఆధ్వర్యంలో శనివారం తల్లులకి పౌష్టికాహార కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా గర్భవతులకు, బాలింతలకు, పిల్లలకు ఆకుకూరలు కూరగాయలు పండ్లు పప్పు దినుసులు పౌష్టికాహారంపై అవగాహన కల్పించారు. పిల్లల్లో పోషణ, లబ్ధిదారులు పోషణల్లో స్వీయ నమోదు ప్రక్రియ తదితరులు తెలిపారు.

మహిళల సంపూర్ణ ఆరోగ్యమే ప్రభుత్వ లక్ష్యం

విశాలాంధ్ర-రొళ్ల: మహిళల సంపూర్ణ ఆరోగ్యమే ప్రభుత్వ లక్ష్యమని మడకశిర శాసనసభ్యులు ఎమ్మెస్ రాజు పేర్కొన్నారు.శనివారం స్థానిక సామాజిక ప్రభుత్వ ఆసుపత్రి ఆవరణంలో మహిళలు గర్భవతులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మహిళల పిల్లల సంరక్షణ కోసం ప్రధాని నరేంద్ర మోదీ,ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు స్వస్థ్ నారీ స్వశక్తి పరివార్ అభయాన్"అనే కార్యక్రమానికి శ్రీకారం చుట్టారని తెలిపారు. సెప్టెంబర్ 17 నుంచి అక్టోబర్ 2 వరకు పక్షోత్సవ ఆరోగ్య శిబిరాలను ప్రతి మహిళలు పాల్గొని ఆరోగ్య పరీక్షలు చేయించుకొని ఆరోగ్యంగా ఉండాలని కోరారు.

జబ్బల శ్రీనివాస్ మంత్రిని విమర్శించే స్థాయి కాదు

విశాలాంధ్ర-గోరంట్ల: అక్టోబర్ 5వ తేదీన తిరుపతి పట్టణంలో కురువల ఆరాధ్య ఆధ్యాత్మిక గురువు శ్రీమహా భక్త కనకదాసు విగ్రహా ఆవిష్కరణ కార్యక్రమం రాష్ట్ర బీసీ సంక్షేమ శాఖ మంత్రి కురుబ సవితమ్మ అధ్వర్యంలో జరగబోవు కార్యక్రమాన్ని ఒక రాజకీయ తాబేదారు అయిన జబ్బల శ్రీనివాసులు మరియు ఇతని దుష్ట చతుష్టమైన నలుగురు అనుచరులతో స్థానిక ప్రెస్ క్లబ్ సందు విలేకరుల సమావేశంలో సవితమ్మతో జరగబోయే కనకదాస విగ్రహావిష్కరణ కార్యక్రమాన్ని బహిష్కరించాలని అనడం విడ్డూరంగా ఉందని కురుబ సంఘం నాయకులు మీడియా సమావేశంలో ఖండించారు. ఈ విషయంపై పార్టీలకతీతంగా గోరంట్ల మండల కురువ సంఘం నాయకుల ఆధ్వర్యంలో మండల కురుబ సంఘం కార్యదర్శి దేవానంద నివాసంలో మీడియా సమావేశం ఏర్పాటు చేశారు. ఈ మీడియా సమావేశంలోకురుబ సంఘం నాయకులు మాట్లాడుతూ జబ్బల శ్రీనివాస్ మంత్రి సవితమ్మను విమర్శించే స్థాయి కాదు అని మండిపడ్డారు.

మహిళల, పిల్లల ఆరోగ్య సంరక్షణే లక్ష్యం

విశాలాంధ్ర-కదిరి: మహిళల,పిల్లల ఆరోగ్య సంరక్షణనే "స్వస్త్ నారీ సశక్తి పరివార్ అభయాన్" ప్రధాన లక్ష్యమని డా.మధుసూదన్ తెలిపారు. ప్రభుత్వ ఏరియా ఆసుపత్రిలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ మహిళల పిల్లల సంరక్షణ కోసం ప్రధాని నరేంద్ర మోదీ,ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు స్వస్త్ నారీ సశక్తి పరివార్ అభయాన్" అనే కార్యక్రమానికి శ్రీకారం దాల్చారని తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ ఏరియా హాస్పిటల్ సూపరింటెండెంట్ డా.విజయ లక్ష్మీ,హాస్పిటల్ డెవలప్మెంట్ సభ్యులు లక్ష్మణ కుటాల, ఆసుపత్రి సిబ్బంది పాల్గొన్నారు.

పర్యావరణ పరిరక్షణ అందరి బాధ్యత

విశాలాంధ్ర-గుడిబండ: ప్రస్తుత సమాజంలో పర్యావరణ పరిరక్షణను ప్రతి ఒక్కరు తమ బాధ్యతగా భావించి విరివిగా చెట్లను నాటి వాటిని సంరక్షించుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందని ఎంపీడీవో కేశవరెడ్డి, తహశీల్దార్ శ్రీధర్ తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన స్వచ్ఛ ఆంధ్ర... స్వర్ణాంధ్ర. కార్యక్రమంలో భాగంగా మండల కేంద్రమైన గుడిబండలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో వారు శనివారం విద్యార్థులతో కలిసి చెట్లను నాటారు. ఈ కార్యక్రమంలో భూ సర్వే డిప్యూటీ తాహశీల్దార్ రాంభూపాల్ రెడ్డి, ఏపీఓ జగదీష్, టిడిపి మండల అధ్యక్షుడు లక్ష్మీ నరసప్ప, సింగల్ విండో అధ్యక్షుడు మద్దనకుంటప్ప, సింగల్ విండో డైరెక్టర్ ప్రకాష్, పంచాయత్ రాజ్ అసిస్టెంట్ ఇంజనీర్ సాయికుమార్, ప్రథమ ఉపాధ్యాయుడు గోవిందప్ప, పీఈటీన్ అజారుద్దీన్, ఉపాధ్యాయ బృందం విద్యార్థులు పాల్గొన్నారు.

దాడికి పాల్పడిన వారిపై చర్యలు తీసుకోండి

విశాలాంధ్ర-కొత్తచెరువు: సీఐటీయూ జిల్లా ప్రధాన కార్యదర్శి ఈఎస్ వెంకటేష్‌పై బుక్కపట్నంలో ఇటీవల వెలుగు సిబ్బంది దాడి చేశారని వారి పైన కఠిన చర్యలు తీసుకోవాలని సమగ్ర శిక్ష అవుట్ సోర్సింగ్ ఎంప్లాయిస్ ఫెడరేషన్ జిల్లా అధ్యక్షుడు ఓపిరెడ్డి, జిల్లా ప్రధాన కార్యదర్శి రామన్న తెలిపారు. కార్మికులు ఉద్యోగుల పక్షాన నిత్యం పోరాడే నాయకులపైన ఇలా దాడులకు పాల్పడడం సమన్యాసం కాదన్నారు ఇందుకు పాల్పడిన వెలుగు సీసీ రవీంద్ర, బుక్ కీపర్ నాగరాజు, వీరిపై తక్షణమే ఉన్నతాధికారులు చర్యలు తీసుకోవాలన్నారు ఇలాంటి చర్యలు పునరావతం కాకుండా వారు చూడాలన్నారు. ఈ కార్యక్రమంలో ఓబులేసు, వరప్రసాద్, స్రవంతి, కాదిరెడ్డి,భాస్కర్ రెడ్డి ముకుంద తదితరులు పాల్గొన్నారు.

ఉపాధ్యాయులకు ఇచ్చిన హామీలు నెరవేర్చాలి

విశాలాంధ్ర-నంబులపూలకుంట: కూటమి ప్రభుత్వం ఉద్యోగ ఉపాధ్యాయులకు ఇచ్చిన హామీల అమలుపై దృష్టి పెట్టి కార్యాచరణ ప్రకటించాలని ఫ్యాప్టో చైర్మన్ గజ్జల హరిప్రసాద్ రెడ్డి డిమాండ్ చేశారు. శనివారం మండల కేంద్రంలో స్థానిక ఉపాధ్యాయులతో కలిసి నిరసన చేపట్టారు. చలో విజయవాడ కార్యక్రమం పోస్టర్ ఆవిష్కరణ చేసిన సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉద్యోగులకు రావాల్సిన డిఏలు, పిఆర్సీ,సకాలంలో ఇస్తామని, దీర్ఘకాలిక బకాయిలు విడతలవారీగా ఇచ్చేందుకు కార్యాచరణ ప్రకటిస్తామని ఇచ్చిన హామీ ఏమైందని ప్రశ్నించారు. ఈ కార్యక్రమంలో ఎస్ టి యు జిల్లా అసోసియేట్ అధ్యక్షులు జవహర్, మండల అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు రామాంజనేయులు, వీర మహేశ్వర, సందీప్, శివయ్య, గోవర్ధన్ రెడ్డి, ధనుంజయ రెడ్డి, పర్వత రెడ్డి, వెంకటరామిరెడ్డి, శ్రీధర్ రెడ్డి, శ్రీనివాసులరెడ్డి, ఖాసిం సాహెబ్, బాబ్జాన్ , పురుషోత్తం రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

త్రుటిలో తప్పిన ప్రమాదం

రహదారి మరమ్మతు చేయండి

విశాలాంధ్ర-రొళ్ల: మండల పరిధిలోని కొడగార్లగుట్ట వద్ద 544ఈ జాతీయ ప్రధాన రహదారి ఒకవైపు గుంతపడి దాదాపు రెండు నెలలు కావొస్తుంది సంబంధిత అధికారులు పట్టించుకోకపోవడంతో ప్రయాణికులకు తరచూ రోడ్డు ప్రమాదాలు జరుగుతున్నాయి. శనివారం పెనుకొండ నుండి కర్ణాటక రాష్ట్రం మంగళూరు వైపు వెళుతున్న కారు కొడగార్లగుట్ట దగ్గర అదుపు తప్పి ఉదయం 6గంటలకు బోల్తా పడింది..కారులో ముగ్గురు వ్యక్తులు ప్రయాణిస్తున్నారు ఎవరికీ ఎటువంటి.హాని జరగలేదు వారు పెనుకొండ కీయా కంపెనీలో పనిచేస్తున్నారు వారు ప్రస్తుతం పండుగకు సొంత ఊరికి వెళుతున్నారు. ఈ క్రమంలో కారు అదుపుతప్పి బోల్తా పడింది.రెండు నెలలు నుండి రోడ్డు మరమ్మత్తు చేయడానికి అక్కడ బిటి రోడ్డు తొలగించి అలాగే వదలిశారు అధికారులు కాని,దానికి సంబందించిన కాంట్రాక్టర్ పంటించుకోవడం లేదు వేగంగా వస్తున్న వాహనాలు కోతకు గురైన రోడ్డును గమనించకుండా ఇలా ప్రమాదానికి గురవుతున్నారు పేరుకు జాతీయ రహదారి కానీ పాడైన రోడ్ల మరమ్మతు పూర్తికాకుండానే ప్రభుత్వం టోల్గేట్ల పేరుతో వాహన దారుల ఖజానా ఖాళీ చేస్తున్నారని వాహనదారులు వాపోతున్నారు.ఇప్పటికైనా మరమ్మతు చేసి రోడ్డు ప్రమాదాల నుండి కాపాడాలని వాహనదారులు కోరుకుంటున్నారు..

వీఆర్‌ఏల సమస్యలు ప్రభుత్వం పరిష్కరించాలి

విశాలాంధ్ర-అమరాపురం: తాము దీర్ఘకాలికంగా ఎదుర్కొంటున్న సమస్యల్ని ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని కోరుతూ మండలంలోని వీఆర్ఏలు అందరూ కలిసి స్థానిక తాసిల్దార్ కార్యాలయం ముందు నిరసన వ్యక్తం చేస్తూ రెవెన్యూ అధికారికి వినతి పత్రాన్ని సమర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అమరాపురం మండల వ్యాప్తంగా వివిధ గ్రామాల్లో చాలీచాలని అరకొర వేతనాలతో గ్రామాల్లో గ్రామ రెవెన్యూ సహాయకులుగా పనిచేస్తున్నామని ఏ ప్రభుత్వం వచ్చిన సమస్యలు పరిష్కరించడం లేదని ఆరోపించారు. ఈ కార్యక్రమంలో మండల వీఆర్ఏల సంఘం అధ్యక్షులు ఈరన్న, ఉపాధ్యక్షులు దార్ మాధప్ప, వీఆర్ఏలు రమేష్, రాజకుమార్, హనుమంతరాయప్ప, రంగమ్మ,తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా స్వచ్ఛంధ్ర.. స్వర్ణాంధ్ర

విశాలాంధ్ర - అగళి : ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న స్వర్ణ ఆంధ్ర స్వచ్ఛ ఆంధ్ర స్వచ్ఛత హీ సేవ-2025 కార్యక్రమంలో భాగంగా మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులచే ర్యాలీ నిర్వహించి మానవహారంగా ఏర్పడి స్వచ్ఛ ఆంధ్ర ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమం థీమ్ 'గ్రీన్ ఏపీ'లో భాగంగా చెట్లు నాటే కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జడ్పిటిసి ఉమేష్,ఎంపీడీవో రాజేంద్రప్రసాద్, తహసిల్దారు సుబ్బారావు,ఈ ఓ ఆర్ డి పద్మ,ఎంఈఓ చంద్రశేఖర్ నాయుడు, ఎన్ఆర్ఈజీఎస్ ఏపీవో మంజునాథ్, పంచాయతీ కార్యదర్శులు రంగనాథ్, మహేష్,ఇరిగేపల్లి సర్పంచ్ లక్ష్మిలింగరాజు,మాజీ సింగల్ విండో అధ్యక్షులు శ్రీనివాస్, క్లస్టర్ కో కన్వీనర్ శివన్న, నాయకులు రాజగోపాల్, కామరాజు,మంజూచరణ్ ఆర్ డబ్ల్యు ఎస్ మండల కోఆర్డినేటర్ వెంకటేష్ బాబు పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

అభివృద్ధికి సహకారం అందించండి

విశాలాంధ్ర-పుట్టపర్తి : పుట్టపర్తి అభివృద్ధికి తద్వారా జిల్లా అభివృద్ధికి తమ వంతు సహకారం అందించాలని శాసనసభ్యురాలు పల్లె సింధూర రెడ్డి, మాజీమంత్రి పల్లె రఘునాథ్ రెడ్డి కలెక్టర్ శ్యాం ప్రసాద్‌ను కోరారు. శనివారం కలెక్టరేట్‌లో కలెక్టర్‌ను ఎమ్మెల్యే, మాజీ మంత్రి కలిసి పుష్పగుచ్ఛాలను అందించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ జిల్లా అభివృద్ధికి తమ వంతు సహకారం అందిస్తామని తెలిపారు. మాజీ మంత్రి మాట్లాడుతూ త్వరలోనే జరిగే సత్యసాయి శతజయంతి ఉత్సవాలను ఒక పండుగలాగా నిర్వహించడానికి మీ సారథ్యంలో కృషి చేయాలని కోరారు. కలెక్టర్ మాట్లాడుతూ ప్రజాప్రతినిధులు, అధికారులు సహకారంతో జయంతి ఉత్సవాలను ఘనంగా నిర్వహించడమే గాక జిల్లా అభివృద్ధికి తన వంతు సహాయ సహకారాలు అందిస్తామని తెలిపారు. చిత్రావతి నది ప్రవాహాన్ని పరిశీలించిన ఎమ్మెల్యే, మాజీ మంత్రి....కర్ణాటకలోని పరగోడు డ్యాం నుండి చిత్రావతి నదిలోకి వస్తున్న నదీ ప్రవాహాన్ని ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి, మాజీ మంత్రి పల్లె రఘునాథరెడ్డి పరిశీలించారు. శనివారం చిత్రావతి నది పొంగి ప్రవహిస్తున్న నీటిని కర్ణాటక నాగేపల్లి బ్రిడ్జి వద్ద పార్టీ నాయకులతో కలిసి పరిశీలించారు. పుడా పార్క్ అభివృద్ధి పనులను పరిశీలించి తొరితగతిన పూర్తి చేయాలని మున్సిపల్ అధికారులను ఆదేశించారు. బాబా జయంతి ఉత్సవాలు సమీపిస్తున్నాయని నేటికీ ఎక్కడ వేసిన పని అక్కడే ఉందని అధికారులు నిర్లక్ష్యం వహించరాదని మున్సిపల్ కమిషనర్ క్రాంతి కుమార్ ను ఎమ్మెల్యే ఆదేశించారు. వర్షాకాలంలో ముంపు ప్రాంతాలలో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని మున్సిపల్ అధికారులు కూడా తగు చర్యలు తీసుకోవాలని ప్రజలు ఎలాంటి ఇబ్బందులు పడకుండా ముందస్తు జాగ్రత్త కలపాలని ఆదేశించారు. అనంతరం మున్సిపాలిటీలోని ఎనుములపల్లి చెరువు మరో పోతుండగా అక్కడికి వెళ్లి పార్టీ నాయకులతో కలిసి పరిశీలించి జల హారతి ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మాజీ మున్సిపల్ చైర్మన్ బెస్త చలపతి, టిడిపి జిల్లా కార్యదర్శి సామ కోటి ఆదినారాయణ, నాయకులు ఓబులేసు, ఆవుల సుబ్రహ్మణ్యం, గంగాధర్ నాయుడు, సురేష్ చౌదరి, కృష్ణ ప్రసాద్, దయ్యాల ఉమాపతి తదితరులు పాల్గొన్నారు.

మరిన్ని వార్తలు E-PAPERలో

విశాలాంధ్ర అనంతపురం/సత్యసాయి
www.visalaandra.com
కర్నూలు, ఆదివారం 21, సెప్టెంబర్ 2025

ఘనంగా దసరా ఉత్సవాలు

విశాలాంధ్ర-ధర్మవరం: మండల పరిధిలోని నాగలూరు వద్ద ఉన్న రూపా రాజా పీ సిఎంఆర్ పాఠశాలలో దసరా పండుగను పురస్కరించుకుని దసరా ఉత్సవాలను ఘనంగా నిర్వహించారు. విద్యార్థినీ, విద్యార్థులు దుర్గాదేవి, మహిషాసురుడు, శ్రీరాముడు సీత, రావణాసురుడు వేషధారణలతో అలరించారు. విద్యార్థులు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు అందరినీ ఆకట్టుకున్నాయి. ఈ సందర్భంగా పాఠశాల చైర్మన్ హర్షవర్ధన్ మాట్లాడుతూ భారతదేశం అనేక సంస్కృతులు, సంప్రదాయాలు, కలగలిపిన భూమి భారతదేశంలో హిందువులు జరుపుకొనే అతి పెద్ద పండుగలలో దసరా పండుగకు ఎంతో విశిష్టత ఉంది అని తెలిపారు. ఈ దసరా పండుగ జరుపుకోవడానికి ఎన్నో పురాణ గాథలు ,చరిత్రలు ఉన్నాయి అని తెలిపారు. వివిధ ప్రదేశాల్లో వివిధ రకాలుగా ఈ పండుగను జరుపుకుంటారు అని తెలిపారు. చెడుపై మంచి సాధించిన విజయానికి ఈ దసరా పండుగ ప్రతీక అని అన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల డైరెక్టర్స్ రూప రాజా కృష్ణ, జగదీష్ ,కరస్పాండెంట్ నాగమోహన్ రెడ్డి, ప్రిన్సిపల్ నరేష్ కుమార్ రెడ్డి, ఉపాధ్యాయ బృందం, విద్యార్థులు పాల్గొన్నారు.

ప్రతి పౌరుడు బాధ్యతగా తీసుకోవాలి

విశాలాంధ్ర-గుంతకల్లు: ప్రతి పౌరుడు సొంత బాధ్యతగా స్వీకరించినప్పుడే స్వచ్ఛందర స్వర్ణాంధ్ర సాధ్యమవుతుందని గుంతకల్ మండల ఇన్చార్జ్ నారాయణ స్వామి అన్నారు. ఈ సందర్భంగా శనివారం పట్టణంలోని కూరగాయల మార్కెట్ నందు స్వర్ణ ఆంధ్ర స్వచ్ఛ ఆంధ్ర స్వచ్ఛతహి సేవ కార్యక్రమం నిర్వహించారు. ముఖ్యఅతిథిగా గుంతకల్ మండల ఇన్చార్జి గుమ్మనూరు నారాయణస్వామి పాల్గొని మాట్లాడారు... కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ నయీమ్ అహ్మద్, చైర్ పర్సన్ భవాని, టౌన్ ప్రెసిడెంట్ గుణశేఖర్, మండల కన్వీనర్ రామన్న చౌదరి, 20 వార్డ్ కౌన్సిలర్ పవన్ కుమార్ గౌడ్, డాక్టర్ పత్తి హిమబిందు, కూటమి ప్రభుత్వ ముఖ్య నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

మొక్కలు సంరక్షించాల్సిన బాధ్యత అందరిది

విశాలాంధ్ర-ధర్మవరం: మొక్కలను నాటి సంరక్షించాల్సిన బాధ్యత అందరిమీద ఉంది అని ప్రిన్సిపుల్ జూనియర్ సివిల్ జడ్జ్ నందిని తెలిపారు. ఈ సందర్భంగా స్వర్ణ ఆంధ్ర స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమములో భాగంగా జడ్జి మొక్కలను నాటారు. ఈ కార్యక్రమంలో బార్ అసోసియేషన్ కార్యదర్శి మూర్తి, న్యాయవాదులు పాల్గొన్నారు. ఎర్రగుంట పట్టణ ఆరోగ్య కేంద్రంలోబీబీ పట్టణంలోని ఎర్రగుంట లో గల పట్టణ ఆరోగ్య కేంద్రంలో డాక్టర్ సురేష్ నాయక్ ఆధ్వర్యంలో స్వర్ణాంధ్ర స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమాన్ని నిర్వహించారు. అనంతరం పరిశుభ్రతను పాటించడానికి ప్రయత్నం చేయాలని పరిసరాలను శుభ్రంగా ఉంచాలని తెలిపారు.

కేహెచ్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో.... పట్టణంలోని కేహెచ్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో స్వచ్ఛ్ ఆంధ్ర స్వర్ణాంధ్ర కార్యక్రమంలో ఎన్ఎస్ఎస్ యూనిట్ ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగిందని కళాశాల ప్రిన్సిపాల్ ప్రభాకర్ రెడ్డి తెలిపారు. వారు మాట్లాడుతూ ఈ కార్యక్రమం అక్టోబర్ 2వ తేదీ వరకు నిర్వహిస్తామని తెలిపారు. అనంతరం మొక్కలను నాటి ప్రతిజ్ఞ చేశారు. ఈ కార్యక్రమంలో అధ్యాపకులు పాల్గొన్నారు. ప్రభుత్వ ఆసుపత్రిలోబీబీ పట్టణంలోని ప్రభుత్వ ఆసుపత్రిలో సూపరిటెండెంట్ తిపేంద్ర నాయక్ ఆధ్వర్యంలో స్వర్ణాంధ్ర స్వచ్ఛందర కార్యక్రమంలో భాగంగా సిబ్బందితో కలిసి ఆసుపత్రి ఆవరణములో మొక్కలను నాటారు. అనంతరం వారు మాట్లాడుతూ మొక్కలను నాటి వాటిని సంరక్షించాల్సిన బాధ్యత ఉంది అని వారు తెలిపారు. అనుకూలమైన ప్రదేశాలలో కూడా మొక్కలను నాటాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో వైద్యులు, ఏవో ఉదయ్ భాస్కర్, సిబ్బంది పాల్గొన్నారు.

వీఆర్ఏల సమస్యలపై ప్రభుత్వం వెంటనే స్పందించాలి

విశాలాంధ్ర-ధర్మవరం: రాష్ట్రంలోని విఆర్ఏల సమస్యలను పరిష్కరించడానికి ప్రభుత్వం వెంటనే స్పందించి చొరువ తీసుకొని వారికి న్యాయం చేయాలని కాంగ్రెస్ పార్టీ నాయకులు తుంపర్తి పరమేశ్ తెలిపారు. ఈ సందర్భంగా వారు వీఆర్ఏలు దీక్ష చేస్తున్న వాటికి మద్దతు పలికారు. అనంతరం వారు మాట్లాడుతూ ఎన్నికల ముందు విఆర్ఏల డిమాండ్లకు హామీ ఇచ్చిన కూటమి ప్రభుత్వం ఇప్పుడు వారిని విస్మరించడం దారుణమని తెలిపారు. ఇప్పటికైనా ప్రభుత్వం మేలుకొని వారికి న్యాయం చేయాలని లేదంటే విఆర్ఏల పోరాటానికి కాంగ్రెస్ పార్టీ సంపూర్ణ మద్దతు ఇస్తుందని తెలిపారు. అలాగే పిసిసి అధినేత్రి షర్మిలమ్మ దృష్టికి తీసుకుని వెళ్లి ప్రభుత్వం మీద ఒత్తిడి పెంచి వారికి న్యాయం చేస్తామని తెలిపారు.

రూ.ఎనిమిది లక్షలు అవినీతి

విశాలాంధ్ర-ధర్మవరం: ఈనెల 16వ తేదీన బుక్కపట్నంలోని వెలుగు కార్యాలయం వద్ద సిఐటీయు జిల్లా ప్రధాన కార్యదర్శి వెంకటేష్ పై దాడికి పాల్పడిన సిసి రవీంద్రను సస్పెండ్ చేస్తూ అతనితోపాటు బుక్కు కీపర్ నాగరాజు మరికొందరిపై కేసు నమోదు చేయాలని సిపిఎం పార్టీ నాయకులు డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా సిపిఎం పార్టీ జిల్లా కమిటీ సభ్యులు పెద్దన్న, జిల్లా చేనేత కార్మిక సంఘం నాయకులు ఎస్హెచ్ భాష, అయూబ్ కాన్, ఆదినారాయణ, హైదర్ వలీ, వెంకటస్వామి, ఖాదర్బాషాలు మాట్లాడుతూ అదేవిధంగా డ్వాక్రా మహిళలకు సంబంధించి దాదాపు 8లక్షల రూపాయలు అవినీతి జరిగిందని తెలిపారు. ఇందు కు సంబంధించిన వారందరిపై కేసు నమోదు చేసి అరెస్టు చేయాలని డిమాండ్ చేశారు. తదుపరి డిప్యూటీ తాసిల్దార్ ఈశ్వరయ్యకు వినతి పత్రాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో ఖాదర్బాషా, వెంకట్ స్వామి తదితరులు పాల్గొన్నారు.

పచ్చదన అభివృద్ధికి ప్రతి ఒక్కరూ కృషి చేయండి

విశాలాంధ్ర-కొత్తచెరువు: పచ్చదన అభివృద్ధికి ప్రతి ఒక్కరూ కృషిచేసి అమ్మ పేరుతో ఓ మొక్కను నాటి సంరక్షించాలని. సిడిపిఓ జయంతి, ఐసీడీఎస్ సూపర్ వైజర్ రజిత, తెలిపారు. మండలం పరిధిలోనే కె లోచర్ల-1 అంగన్వాడీ కేంద్రంలో పోషణ్ -మా

కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రతి మనిషి మంచి పోషక విలువలు కలిగిన సమతుల ఆహారం తీసుకోవాలి.తీసుకునే ఆహారం లో చక్కెరలు తక్కువగా వుండేలా చూసుకోవాలి అప్పుడే ఒబెసిటీ బారినపడకుండా శరీరం సమతులంగా వుంటుందన్నారు. ప్రతి ఇంటా తల్లి పేరుతో మొక్క నాటి దానిని తల్లి అంత భద్రంగా సంరక్షించాలన్నారు అంగన్వాడీ కేంద్రంలో గర్భిణీతో మొక్కను నాటించి గ్రామ ప్రజలతో పోషణ్ మహ్ ప్రతిజ్ఞ చేయించారు. కార్యక్రమంలోఅంగన్వాడీ కార్యకర్తలు లీలావతి,సుబ్బలక్ష్మి,సుబ్బమ్మ, పార్వతమ్మ, కృష్ణ కుమారి,మంగమ్మ,శ్రావణి ఆశా వర్కర్లు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

మున్సిపల్ చైర్మన్‌ను అధికారులను సన్మానం

విశాలాంధ్ర - హిందూపురం : గణేష్ నవరాత్రులు భక్తిశ్రద్ధలతో నిర్వహించి సెప్టెంబర్ 4వ తేదీ నిమర్జనం చేయడం, మన రాష్ట్రంలో వినాయక చవితి ఉత్సవాలు హిందూపురంలోనే అత్యంత వైభవంగా నిర్వహించడం, ఊరేగింపు సందర్భంగా దాదాపు 150 వినాయకులను ఘనంగా ఊరేగింపు జరిగింది. ఊరేగింపు సందర్భంగా పట్టణంలో రోడ్ల మరమ్మతులు స్పీడ్ బ్రేకర్ల తొలగింపులు, కరెంటు తీగల తొలగింపు, కోనేటి దగ్గర క్రేన్లు, జెసిబి లు ఏర్పాటు చేసి నిమర్జనం కార్యక్రమం నిరాటంకంగా జరగడానికి సహకరించిన మున్సిపల్ చైర్ పర్సన్ డి ఈ. రమేషను, వన్ టౌన్ సిఐ రాజగోపాల్ నాయుడును, మున్సిపల్ కమిషనర్ మల్లికార్జున గారిని ఉత్సవ సమితి సభ్యులు ధన్యవాదాలు కృతజ్ఞతలు తెలియజేస్తూ వారిని దృశ్యాలువతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో వైటిపి. శ్రీనివాసులు, ఆదర్శ్ కుమార్, రమేష్ రెడ్డి, నిమ్మకాయల రాము, పాండురంగారావు, టి కే. బాబు, రమేష్ తోపాటు సభ్యులు పాల్గొన్నారు.

ప్రైవేట్ పాఠశాలపై చర్యలు తీసుకోండి

విశాలాంధ్ర-ఉరవకొండ: ఉరవకొండ మండలం అమిద్యాల గ్రామంలో శ్రీ సిద్దేశ్వర ప్రైవేట్ ఇంగ్లీష్ మీడియం పాఠశాలలో కనీస వసతులు లేవని నిబంధనలకు విరుద్ధంగా నడుస్తున్న ఈ పాఠశాలపై చర్యలు తీసుకోవాలని ఏఐఎస్ఎ విద్యార్థి సంఘం రాష్ట్ర సహాయ కార్యదర్శి భీమేష్ తెలిపారు. శనివారం స్థానిక మండల విద్యాశాఖ అధికారికి పాఠశాలపై చర్యలు తీసుకోవాలని వినతి పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా విద్యార్థి సంఘం నాయకులు మాట్లాడుతూ పాఠశాలకు బిల్డింగ్ ఫిట్నెస్ లేదని అలాగే పాఠశాలలో కనీస సదుపాయాలు, అర్హత కలిగిన ఉపాధ్యాయులు కూడా లేరన్నారు. నిబంధనలకు విరుద్ధంగా నడుస్తున్న ఈ పాఠశాలపై చర్యలు తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమం విద్యార్థి సంఘం నాయకులు మంజు, వినయ్, అభి తదితరులు పాల్గొన్నారు.

బంగారు కుటుంబాలను గుర్తించండి

విశాలాంధ్ర-పుట్టపర్తి : రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన పి4 బంగారు కుటుంబాలు మార్గదర్శి కార్యక్రమంలో విజయవంతం చేయాలని కలెక్టర్ శ్యాంప్రసాద్ సంబంధిత అధికారులను ఆదేశించారు. శనివారం పట్టణంలోని సాయి ఆరామంలో జరిగిన స్వర్ణాంధ్ర 2047 అమలుపై గ్రామ, వార్డు సచివాలయాల సిబ్బందికి శిక్షణ కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా పాల్గొన్న కలెక్టర్ మాట్లాడుతూ పి4 బంగారు కుటుంబాలు, మార్గదర్శి కార్యక్రమం ఎంతో గొప్ప ఉద్దేశంతో ముఖ్యమంత్రి చంద్రబాబు శ్రీకారం చుట్టడం జరిగిందన్నారు. సమాజంలో ఆర్థిక అసమానతలు, గ్రామానికి సేవలు అందించ దానికి ఈ మార్గదర్శి బంగారు కుటుంబాలు పి4 కార్యక్రమం మంచి వేదికగా ఉపయోగపడుతుందన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ సచివాలయాల వార్డు ఉద్యోగులు మూల స్తంభం లాంటివారు అని 45 రోజులలో బంగారు కుటుంబాలను మార్గదర్శులను గుర్తించాలని కోరారు. సమాజానికి ఏదో విధంగా సహాయ పడాలని మనస్సు కలిగిన వ్యక్తులు ఉంటారని వారి సహాయాన్ని ఈ కార్యక్రమానికి వినియోగించుకోవాలన్నారు. అలాంటి మార్గదర్శకులను గుర్తించి సమాజ అభివృద్ధికి మీ వంతు కృషి చేయాలని కలెక్టర్ కోరారు. ఈ కార్యక్రమంలో రాష్ట్రస్థాయి అధికారులు సందీప్, రాజశేఖర్, సిపిఓ విజయ్ కుమార్, జిల్లా వార్డు గ్రామ సచివాలయాల సిబ్బంది, శిక్షకులు పాల్గొన్నారు.

ఆర్డీటీని పరిరక్షించాలి

విశాలాంధ్ర-పెనుకొండ: కరువు నేలపై కరుణ చూపించిన ఆర్డిటి పై ఇంత వివక్షత అవసరమా అంటూ గళం విప్పారు, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర బహుజన చైతన్య వేదిక అధ్యక్షుడు, హైకోర్టు ప్రముఖ న్యాయవాది శివరామకృష్ణ, శనివారం పేద ప్రజలతో కలిసి ర్యాలీ నిర్వహించారు, , కరువు నేల అయిన రాయలసీమలో 50 సంవత్సరాల క్రితం నుండి పేద ఇంటి ప్రతి బిడ్డకు చదువు, పెళ్లిళ్లు, ఇల్లు, ఆరోగ్యం అంటూ వివిధ రకాలుగా సేవలు అందించిన ఆర్డిటిపై ఇంత వివక్షత ఎందుకు అంటూ ర్యాలీ నిర్వహించారు. స్థానిక అంబేద్కర్ సర్కిల్లో అంబేద్కర్ విగ్రహానికి పూలమాలవేసి అనంతరం దర్గా సర్కిల్, ఎస్ కే డి సర్కిల్, మడకశిర రోడ్, ఎన్టీఆర్ సర్కిల్ మీదుగా ర్యాలీ నిర్వహించి అనంతరం స్థానిక ఆర్డిఓ కార్యాలయం ప్రాంగణంలో బైఠాయించి తమ నిరసన తెలియజేశారు, అనంతరం ఆర్డిఓ ఆనంద్ కుమార్ కు వినతి పత్రాన్ని సమర్పించారు,ఉమ్మడి అనంతపురం జిల్లాలో 14 మంది ఎమ్మెల్యేలు, ఇద్దరు ఎంపీలు, ముగ్గురు మినిస్టర్లు ఉన్నా కూడా అసెంబ్లీ సమావేశాల్లో ఏ ఒక్కరు ఆర్ డి టి గురించి మాట్లాడలేదని, మా ఇంటి ఆడబిడ్డ

పుట్టపర్తి ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి మాత్రమే ఆర్ డి టి ఘోషను అసెంబ్లీలో వినిపించారని, ఎన్నో వేల కుటుంబాలకు అండగా నిలబడిన ఆర్ డి టి కి కూటమి ప్రభుత్వం అండగా నిలబడి కేంద్ర ప్రభుత్వంతో మాట్లాడి ఆర్డిటికీ ఉన్న సమస్యలు తొలగించాలన్నారు,బహుజన చైతన్య వేదిక అధ్యక్షుడు శివరామకృష్ణ మీడియాతో మాట్లాడుతూ ప్రతి పేద ఇంటి కుటుంబానికి ఎంతో ఆసరాగా నిలబడి, మీకు మేమున్నాం అంటూ కొండంత ధైర్యం నింపిన ఆర్ డి టి కి నేడు ఎన్ని కష్టాలు రావడం దురదృష్టకరమన్నారు. ఈ కార్యక్రమంలో డివిజన్ స్థాయి నుంచి పేద ప్రజలు బడుగు బలహీన వర్గాలు బహుజన చైతన్య వేదిక సభ్యులు పాల్గొన్నారు.

బీఫార్మసీ, ఎమ్మెస్సీ పరీక్ష ఫలితాలు విడుదల

విశాలాంధ్ర - జేఎన్టీయూఏ : జవహర్లాల్ నెహ్రూ సాంకేతిక విశ్వవిద్యాలయం పరిధిలోజూన్, జులై , ఆగష్టు నెలలలో నిర్వహించిన బీఫార్మసీ, ఎం ఫార్మసీ, ఎమ్మెస్సీ పరీక్ష ఫలితాలును విడుదల చేసినట్లు ఉపకులపతి ఆచార్య హెచ్. సుదర్శన రావు, రిజిస్ట్రార్ ఆచార్య ఎస్. కృష్ణయ్య ఆదేశాలతో విడుదల చేసినట్లు పరీక్షల విభాగాధిపతి వి.నాగప్రసాద నాయుడు తెలిపారు. బీ.ఫార్మసీ రెండవ సంవత్సరం రెండవ సెమిస్టర్ (ఆర్23) రెగ్యులర్, (ఆర్19),(ఆర్15) సప్లిమెంటరీ, బీ.ఫార్మసీ రెండవ సంవత్సరం ఒకటవ సెమిస్టర్ (ఆర్23), (ఆర్19), (ఆర్15) సప్లిమెంటరీ ఫలితాలు, ఫార్మ.డి. రెండవ సంవత్సరం (ఆర్17) రెగ్యులర్, సప్లిమెంటరీ, ఫార్మ.డి. రెండవ సంవత్సరం (ఆర్14) సప్లిమెంటరీ, ఫార్మ.డి.ఐదవ సంవత్సరం (ఆర్17) అడ్వాన్స్ సప్లిమెంటరీ పలితాలు, ఎమ్మెస్సీ రెండవ సెమిస్టర్ (ఆర్21) రెగ్యులర్, సప్లిమెంటరీ , ఒకటవ సెమిస్టర్ (ఆర్21) సప్లిమెంటరీ పరీక్షా ఫలితాలను వెబ్సైట్లో పొందుపరిచినట్లు డైరెక్టర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో కంట్రోలర్ అఫ్ ఎక్సామినేషన్ ఆచార్య ఎ.పి.శివ కుమార్,అడిషినల్ కంట్రోలర్స్ ఆచార్య జి.శంకర్ శేఖర్ రాజు, డాక్టర్ శ్రీధర్ పాల్గొన్నారు.

వీఆర్ఏల సమస్యలు పరిష్కరించాలి

విశాలాంధ్ర-పెనుకొండ: వీఆర్ఏల సమస్యలు పరిష్కరించాలని కోరుతూ శనివారం ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి ప్రసంగిస్తూ సిపిఐ నాయకులు శ్రీరాములు మాట్లాడుతూ గత 30సంవత్సరాల నుండి గ్రామీణ ప్రాంతాల్లో ప్రజలకు ప్రభుత్వానికి అనేక సేవల అందిస్తున్న గ్రామ రెవెన్యూ సహాయకులకు నేటికీ కూడా జీతాలు పెంచడం లేదు అనేక ప్రభుత్వాలు మారుతున్న కూడా గ్రామ రెవెన్యూ సహాయకుల తలరాతలు మారలేదని ఆవేదన వ్యక్తం చేయడం జరిగింది. వీఆర్ ఏలను వీఆర్వోలుగా ప్రమోషన్స్ ఇవ్వాలని, వీఆర్ఏలకు కనీస వేతనం రూ.22 వేలు ఇవ్వాలని, నామినేలను వీఆర్ఏ లోగా నియమించాలని, అటెండర్ రికార్డ్ అసిస్టెంట్ వాచ్మెన్ పోస్టులు ఇవ్వాలని తదితర డిమాండ్ల పరిష్కారం కోసం చేస్తున్న నిరసన కార్యక్రమం రాష్ట్రవ్యాప్తంగా ఉద్యమం ఉధృతం చేస్తామని ర్యాలీగా వెళ్లి ఆర్డీవో కార్యాలయంలో పరిపాలన అధికారి వెంకటేశ్వరరావుకువినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వానికి హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ నాయకులు మల్లికార్జున, నరసింహులు, వీఆర్ఏల సంఘం నాయకులు నరసప్ప ,అంజనప్ప, లక్ష్మీకాంతమ్మ, సుశీలమ్మ, రాజేశ్వరి, రాధమ్మ, తదితరులు పాల్గొన్నారు.

ప్రతి ఒక్కరూ మొక్కలు నాటండి

విశాలాంధ్ర - నంబులపూలకుంట : స్వచ్ఛ ఆంధ్ర-స్వచ్ఛ దివస్‌లో భాగంగా శనివారం మండలంలోని అన్ని గ్రామ పంచాయతీలలో గ్రీన్ ఆంధ్ర కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా మొక్కలు నాటడంతో పాటు,

పారిశుద్ధ్యంపై అవగాహన కల్పిస్తూ ర్యాలీలు, మానవహారాలు నిర్వహించారు. నంబులపూలకుంట కేంద్రంలో జరిగిన ర్యాలీలో స్వచ్ఛ ఆంధ్ర-స్వచ్ఛ భారత్ డైరెక్టర్ పర్వీన్ భాను పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో పార్థసారథి,డిప్యూటీ ఎంపీడీవో మాధవ రెడ్డి,ఎస్సై వలి బాషా, హెచ్ ఎం మోహన్ రెడ్డి, పంచాయతీ సిబ్బంది, ఎన్ఆర్ఈజీఎస్ ఉద్యోగులు,ప్రజా ప్రతినిధులు, గ్రామ ప్రజలు, పాఠశాల విద్యార్థులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

ఎరువుల దుఖాణాలు తనిఖీ

విశాలాంధ్ర-ముదిగుబ్బ:ముదిగుబ్బ మండలంలోని ఎరువుల దుకాణాలను శనివారం తహశీల్దార్, వ్యవసాయ అధికారి మరియు పోలీసు బృందం ఆకస్మిక తనిఖీ నిర్వహించింది. ఈ సందర్భంగా పట్టణంలోని పలు షాపులను తనిఖీ చేసి యూరియా ఎరువుల పంపి ణీని ఆరా

తీశారు. రిజిస్టర్లు, బిల్ బుక్కులు సక్రమంగా నిర్వహించని డీలర్లపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఈ సందర్భంగా తహశీల్దార్ నారాయణ స్వామి మాట్లాడుతూ యూరియా పంపిణీ సక్రమంగా నిర్వహించాలని డీలర్లను హెచ్చరించారు. రైతు నుండి పట్టాదారు పాసుపుస్తకం, ఆధార్ నకళ్లను తీసుకొని పంట పెట్టిన రైతులకు రెండు బస్తాలవరకు యూరియా పంపిణీ చేయాలని కోరారు. తహసీల్దార్ నారాయణ స్వామి, మండల వ్యవసాయ అధికారి రవీంద్ర,కానిస్టేబుల్ శ్రీనివాసులు, ఎంపీఈఓ నాగరాజు పాల్గొన్నారు.

మొక్కలు నాటుతున్న బిజెపి నాయకులు

విశాలాంధ్ర-పామిడి: కేంద్ర ప్రభుత్వం ఈనెల 17 నుంచి అక్టోబర్ 2 తేదీ వరకు తలపెట్టిన సేవాపక్వార్ కార్యక్రమంలో భాగంగా మొక్కలు నాటే కార్యక్రమాన్ని నిర్వహించింది. శనివారం పామిడి పంచాయతీ పరిధిలోని పి.కొండాపురంలో బిజెపి మండల అధ్యక్షుడు అంజి నాయక్, ప్రధాన కార్యదర్శి కుమారస్వామిల ఆధ్వర్యంలో మొక్కలు నాటారు. ఈకార్యక్రమంలో ఉపాధ్యక్షుడు సుందరయ్య, కుమార్ సుధీర్ రామచంద్ర మంజు సునీల్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

పర్యావరణాన్ని పెంచుదాం.. రాష్ట్రాన్ని కాపాడుదాం

విశాలాంధ్ర - కళ్యాణదుర్గం టౌన్ : స్వర్ణాంధ్ర స్వేచ్ఛ ఆంధ్ర కార్యక్రమంలో భాగంగా శనివారం స్థానిక ఎస్‌విజిఎం ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రాంగణంలో మొక్కలు నాటి పర్యావరణ నుంచి కలిగే లాభాలను విద్యార్థిని విద్యార్థులకు అవగాహన కల్పించారు. శనివారం వీసీపీలో భాగంగా కళాశాల ఆవరణంలో మొక్కలు నాటి మొక్కల వల్ల కలిగే లాభాలను వివరించి స్వేచ్ఛ ఆంధ్ర ప్రతిజ్ఞ చేయించారు.వైస్.ప్రిన్సిపాల్ ఎంవి శేషయ్య, రవిశంకర్, శోకత్ అలీ, మౌనిక సాయి, చాముండేశ్వరి, చిట్టిబాబు, తదితరులు పాల్గొన్నారు.

స్వర్ణ ఆంధ్ర స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమం

విశాలాంధ్ర-పామిడి: పామిడి మండలంలోని సొరకాయలపేట గ్రామంలో మూడవ శనివారం సందర్భంగా స్వర్ణఆంధ్ర -స్వచ్ఛఆంధ్ర కార్యక్రమాన్ని నిర్వహించారు. పచ్చదనం పరిశుభ్రత లోభాగంగా అధికారులు టిడిపి నాయకులు మొక్కలు నాటే కార్యక్రమాన్ని నిర్వహించారు. అనంతరం గ్రామ పరిశుభ్రత పాటించారు. పంచాయతీ కార్యదర్శి రేఖ, టెక్నికల్ చంద్ర,సిసి సుబ్బరాయుడు, అసిస్టెంట్ఇంజనీరు ఓబిరెడ్డి, వెల్ఫేర్ రాము, డిజిటల్ అసిస్టెంట్ మహేంద్ర, గ్రామం యొక్కటిడిపి నాయకులు మాజీ సర్పంచ్ రామయ్య,అబ్దుల్ ఖాదర్,డీలర్ వీరారెడ్డి,శంకర్, సాదం రామాంజనేయులు, దొడ్లో రామంజి,వడ్డే నాగన్న, సుబ్రహ్మణ్యం, సుబ్బమ్మ, సచివాలయ సిబ్బంది, డాక్రా మహిళలు, ఉపాధి హామీ కూలీలు తదితరులు పాల్గొన్నారు.

టీడీపీ నేత మృతికి నివాళి

విశాలాంధ్ర-కళ్యాణదుర్గం: కంబదూరు మండలం డి.చెన్నేపల్లి గ్రామానికి చెందిన టిడిపి సీనియర్ నాయకులు చిన్న ముత్యాలప్ప (85) మృతి చెందారు. కర్తనపర్తి గ్రామపంచాయతీ సర్పంచ్‌గా చిన్న ముత్యాలప్ప భార్య రామలక్ష్మి పని చేశారు. టిడిపిలో శీన నాయకుడిగా గుర్తింపు ఉన్న ముత్యాలప్ప మృతి చెందిన విషయాన్ని తెలుసుకున్న ఎమ్మెల్యే సురేంద్రబాబు మేనల్లుడు ధర్మతేజ గ్రామానికి వెళ్లి భౌతిక కాయానికి నివాళి అర్పించారు. చిన్న ముత్యాలప్ప కుటుంబానికి టీడీపీ అండగా ఉంటుందని కుటుంబ సభ్యులకు భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు కర్ణం కిష్టప్ప, నాగరాజు, నాగేంద్ర, సుధాకర్ ,విశశాంక్ తదితరులు పాల్గొన్నారు.

పాఠశాలలో పిఎయల్ కార్యక్రమం సందర్శన

విశాలాంధ్ర-కూడేరు: మండల కేంద్రంలోని కేజీబీవీ పాఠశాల యందు శనివారం పాఠశాలలో అమలవుతున్న పాల్ పర్సనాలిజెడ్ అడాప్టివ్ లెర్నింగ్ కార్యక్రమాన్ని ఎంఈఓ సాయి కృష్ణ సందర్శించారు. ఈ కార్యక్రమం ముఖ్య ఉద్దేశం ఆరవ తరగతి నుండి తొమ్మిదవ తరగతి చదువుతున్న విద్యార్థులకు తెలుగు, ఇంగ్లీష్, గణితం సబ్జెక్టులలో వారి యొక్క బోధన స్థాయిని విద్యార్థులే స్వయంగా తెలుసుకొని ఈ పాల్ కార్యక్రమం ద్వారా తమ స్థాయిని మెరుగు పరుచుకోవచ్చు అని విద్యార్థులకు తెలిపారు. కార్యక్రమంలో విద్యార్థులతో పాటు కేజీబీవీ ప్రత్యేక అధికారి ఉమాదేవి, పాఠశాల టీచర్లు పాల్గొన్నారు.

కోర్టు ప్రాంగణంలో స్వచ్ఛ ఆంధ్ర

విశాలాంధ్ర-పెనుకొండ: స్వర్ణాంధ్ర స్వచ్ఛ్ ఆంధ్రలో భాగంగా శనివారం పెనుకొండ కోర్టు ఆవరణంలో కోర్టు సిబ్బంది అటవీ శాఖ సిబ్బంది, పంచాయతి వారు కోర్టు సిబ్బంది పాల్గొని వనమహోత్సవ కార్యక్రమం చేశారు. అందరూ స్వచ్ఛంధ్రలో భాగస్వాములు అవుతామని ప్రతిజ్ఞ చేశారు,ఇందులో భాగంగా కోర్టు ఆవరణలో జడ్జిల ఆధ్వర్యంలో మొక్కలు నాటారు.

యూరియా పంపిణీ

విశాలాంధ్ర-అమరాపురం: అమరాపురం మండల కేంద్రంలోని ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం కార్యాలయం వద్ద శనివారం అమరాపురం మండలం సింగల్ విండో అధ్యక్షులు ఎన్ గణేష్, డైరెక్టర్లు దాదు ధనుంజయ, రైతులకు యూరియా పంపిణీ చేశారు. అగ్రికల్ కార్యాలయంలో రైతులకు సంబంధించి డ్రోన్ కెమెరాను మంజూరు చేశారు. ఈ డ్రోన్ కెమెరాతో ట్రైల్ చూపించి డ్రోన్ కెమెరా పై రైతులకు ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ అధికారి మంజునాథ్, సీఈవో మంజునాథ్, మాజీ జెడ్పిటిసి నరసింహమూర్తి, మండల కన్వీనర్ కృష్ణమూర్తి ,మాజీ ఎంపిటిసి చంద్రప్ప, ఎస్సీ సెల్ అధ్యక్షులు జయకుమార్, నాగరాజు నిరంజన్ పిఎస్ ప్రసాద్ నిద్రగట్ట సర్పంచ్ లోకేష్ బిఎస్ నాగరాజు, ప్రదీప్ రెడ్డి దేవరాజు భరత్, రైతులు, కూటమి కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

ఫర్టిలైజర్స్ షాపులను ఆకస్మిక తనిఖీ

విశాలాంధ్ర-యాడికి: మండలంలోని రాయలచెరువు లోని పలు ఎరువుల దుకాణాలను విజిలెన్స్,వ్యవసాయ అధికారులు శనివారం ఆకస్మికంగా ఫర్టిలైజర్ షాపులను శనివారం తనిఖీలు చేశారు. ఈ తనిఖీల్లో భాగంగా న్యూ లక్ష్మీ వెంకటేశ్వర ఫర్టిలైజర్స్,

శ్రీలక్ష్మీ వెంకటేశ్వర ఫర్టిలైజర్స్, భాస్కర ఫర్టిలై జర్స్ దుకాణాలలో ఎరువులను వాటి రికార్డులను పరిశీలించారు. న్యూ లక్ష్మీ వెంకటేశ్వర ఫర్టిలైజర్స్ దుకాణంలో రికార్డులు సరిగా లేని రూ.1,85,000 ఎరువులకు అమ్మకపు నిలిపివేత ఉత్తర్వులు జారీ చేశారు.యూరియా కృత్రిమ కొరత సృష్టించిన, ఎమ్మార్పీ ధర కంటే ఎక్కువ అమ్మిన వారిపై చట్టప్రకారం చర్యలు తీసుకుంటామని విజిలెన్స్ డిఎస్పి నాగభూషణం తెలిపారు. ఈ కార్యక్రమంలో విజిలెన్స్ ఏవో వాసు ప్రకాష్, విజిలెన్స్ ఎస్ఐ నరేంద్ర భూపతి, మండల వ్యవసాయ అధికారి మహబూబ్ బాషా పాల్గొన్నారు.

22 నుంచి పెన్నాహెూబిలంలో దసరా నవరాత్రులు

విశాలాంధ్ర-ఉరవకొండ: ఉరవకొండ మండలం పెన్నహెూబిలం శ్రీ లక్ష్మీ నరసింహస్వామి దేవస్థానంలో వెలసిన శ్రీ ఉద్భవ మహాలక్ష్మి అమ్మవారి దసరా నవరాత్రులు ఈనెల 22 నుంచి అక్టోబర్ రెండవ తేదీ వరకు అత్యంత భక్తిశ్రద్ధలతో నిర్వహించనున్నట్లు ఆలయ కార్య నిర్వహణ అధికారి తిరుమలరెడ్డి తెలిపారు. శనివారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ నవరాత్రి ఉత్సవాలలో అమ్మవారు భక్తులకు రోజు ఒక రూపంలో దర్శనం ఇస్తారని తెలిపారు. ఈనెల 22 న అమ్మవారు ఆదిలక్ష్మి 23గజలక్ష్మి,24ధాన్య లక్ష్మి, 25 సౌభాగ్య లక్ష్మి, 26ధనలక్ష్మి, 27సంతానలక్ష్మి, 28మహాలక్ష్మి, 29విద్యాలక్ష్మి, 30 ధైర్యలక్ష్మి అక్టోబర్, 1 వీరలక్ష్మి 2 విజయలక్ష్మి రూపంలో భక్తులకు అమ్మవారు దర్శనమిస్తారని తెలిపారు.

స్వర్ణాంధ్ర స్వచ్ఛ ఆంధ్రలో అందరూ భాగస్వాములు కావాలి

విశాలాంధ్ర-ఉరవకొండ: స్వర్ణ ఆంధ్ర - స్వచ్ఛఆంధ్రా కార్యక్రమాలలో ప్రతి ఒక్కరూ భాగస్వాములై ఉరవకొండ పట్టణాన్ని స్వచ్ఛత పట్టణంగా రూపొందించేందుకు ప్రజలు తోడ్పాటు అందించాలని ఉరవకొండ మేజర్ గ్రామపంచాయతీ కార్యదర్శి గౌస్ సాహెబ్ తెలిపారు. శనివారం ఉరవకొండ పట్టణంలో స్వర్ణ ఆంధ్ర - స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమాలలో భాగంగా పట్టణంలో ర్యాలీ నిర్వహించారు. వివిధ ప్రభుత్వ పాఠశాలలు కార్యాలయాలు ఆవరణలో మొక్కలు నాటారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ మినుగ లలిత, పంచాయతీ వార్డు సభ్యులు, టిడిపి పార్టీ నాయకులు, పంచాయతీ, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

శింగనమలలో స్వర్ణాంధ్ర.. స్వచ్ఛంధ్ర

విశాలాంధ్ర-శింగనమల:మండల కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయం ఆవరణంలో స్వర్ణాంధ్ర స్వచ్ఛాంధ్ర కార్యక్రమంలో భాగంగా ఎంపీడీవో కార్యాలయం సిబ్బంది ఏవో నాగభూషణం రెడ్డి, ఎంఈఓ నరసింహా రాజు, పంచాయతీ కార్యదర్శి తిప్పే స్వామి, ఏపీవో భాగ్యలక్ష్మి, ఏపిఎం, ఈశ్వరయ్యలు పచ్చదనంలో భాగంగా మొక్కలు నాటి నీళ్ళు పోశారు. అనంతరం హైస్కూల్ విద్యార్థులతో కలిసి బస్టాండ్‌లోని అంబేద్కర్ సర్కిల్లో మానవహారంగా ఏర్పడి పచ్చదనాన్ని పెంచుదాం, భవిష్యత్ తరాలకు ఆరోగ్యకరమైన వాతావరణాన్ని అందిద్దామని నినాదాలు చేశారు. ఈ కార్యక్రమంలో హై స్కూల్ అధ్యాపక బృందం, విద్యార్థిని విద్యార్థులు, ఎంపీడీవో కార్యాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

పర్యావరణ పరిరక్షణతో మానవాళి మనుగడ

విశాలాంధ్ర-రాప్తాడు: పర్యావరణ పరిరక్షణతో మానవాళి మనుగడ సాధ్యమని ఎంపీడీఓ బి.విజయలక్ష్మి తెలిపారు. స్వర్ణ ఆంధ్ర - స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమంలో భాగంగా శనివారం గ్రీన్ ఏపీని పురస్కరించుకుని మండలంలోని అన్ని గ్రామ పంచాయతీలలో మొక్కలు నాటి నీరు పోశారు. ప్రతి ఒక్కరూ తాము చేసుకునే శుభకార్యక్రమానికి తమ వంతు బాధ్యతగా ఒక మొక్కను నాటి కాపాడుకోవడం వల్ల సమాజానికి మేలు చేకూర్చినవారు అవుతారన్నారు. కార్యక్రమంలో ఈఓఆర్డీ జి.ఆనంద్ ప్రసాద్, మండల కన్వీనర్ పంపు కొండప్ప, సర్పంచ్ సాకే తిరుపాలు, ఆర్.డబ్ల్యు.ఎస్. జేఈ వరలక్ష్మి, ఏపీఓ ఎ.సావిత్రి, పంచాయతీ కార్యదర్శి ప్రేమ్ కుమార్, టెక్నికల్, ఫీల్డ్ అసిస్టెంట్లు కృష్ణమూర్తి, తలారి శివ తదితరులు పాల్గొన్నారు.

ఈ నెల 23న మెగా జాబ్ మేళా

విశాలాంధ్ర-యాడికి: యాడికి మండల కేంద్రంలోని శ్రీ వెంకటేశ్వర డిగ్రీ కాలేజీలో ఈ నెల 23 న ఉదయం 9:30 నుంచి సాయంత్రం 5:00 గంటల వరకు ఎమ్మెల్యే జె.సి. అస్మిత్ రెడ్డి సహకారంతో మెగా జాబ్ మేళా నిర్వహిస్తున్నట్లు కళాశాల ప్రిన్సిపల్ హరినాథ్ రెడ్డి,నిర్వాహకులు తెలిపారు. ఈ సందర్భంగా హరినాధ రెడ్డి మాట్లాడుతూ తాడిపత్రి నియోజకవర్గ నిరుద్యోగులకు ఉద్యోగాలు ఉపాధి కల్పించడమే లక్ష్యంగా తాడిపత్రి శాసన సభ్యులు జేసి అస్మిత్ రెడ్డి కార్యక్రమాన్ని చేపడుతున్నట్లు తెలిపారు. ఈ జాబ్ మేళాను ఏపీ ఎస్ ఎస్ డి సి, ఎస్ ఈఈడిఏపి,సంయుక్తంగా నిర్వహిస్తున్నాయని, 50కి పైగా నేషనల్, మల్టీనేషనల్ కంపెనీలు పాల్గొంటాయన్నా రు..10వ తరగతి, ఇంటర్మీడియట్, ఐటిఐ, డిప్లమా, డిగ్రీ, బీటెక్ పీజీ వరకు చదివిన అభ్యర్థులు పాల్గొ నవచ్చు ,పాల్గొనాలనుకునేవారు. వెబ్‌సైట్‌లో రిజిస్టర్ చేసుకుని అడ్మిట్ కార్డ్‌తో రావాలన్నారు. మరిన్ని వివరాలకు ఈ నంబర్లకు 8341168363, 9885908387, 9441325026 ఫోన్ చేసి సంప్రదించాలని సూచించారు.

స్మార్ట్ రేషన్ కార్డులు పంపిణీ చేస్తాం

విశాలాంధ్ర - యాడికి : మండల కేంద్రంలోని ప్రజలకు యాడికి స్టోర్ డీలర్లు మధురాజు, నరసింహ చౌదరి, ఆదినారాయణ యాదవ్, రామాంజనేయులు శనివారం పార్టీ కార్యాలయంలో సమావేశం ఏర్పాటు చేశారు. సందర్భంగా వారు మాట్లాడుతూ యాడికి గ్రామపంచాయతీ పరిధిలో కొత్త రేషన్ కార్డు, పంపిణీ చేయడంలో, కాస్త ఆలస్యం అవుతున్న, ఎవరు అధైర్య పడాల్సిన అవసరం ఏమీ లేదు మీ ఇంటి దగ్గరకు, సచివాలయం సిబ్బంది, వచ్చి ప్రతి ఒక్కరికి, నూతన స్మార్ట్ కార్డులు మంజూరు ప్రతి ఒక్క లబ్ధిదారునికి పంపిణీ చేస్తామన్నారు. ప్రతి ఒక్కరికి రేషన్ కార్డు అందాలని మా నాయకులు తాడిపత్రి శాసనసభ సభ్యులు జెసి అశ్విత్ రెడ్డి ఆదేశాల మేరకు ప్రతి ఒక్కరికి రేషన్ కార్డులు అందుతాయని తెలిపారు. ఎవరు కూడా అధికారులు, ప్రభుత్వ కార్యాలయం చుట్టూ తిరగాల్సిన అవసరం లేదని గ్రామ ప్రజలకు తెలిపారు.

గర్భస్థ శిశువు లింగ నిర్ధారణ నిషేధ చట్టంను ఉల్లంఘిస్తే చర్యలు తప్పవు

విశాలాంధ్ర-గుంతకల్లు: పుట్టకముందే తీర్పు వద్దుబి ప్రతి ప్రాణం సమానమే అని, ఎవరైనా గర్భస్థ శిశువు లింగ నిర్ధారణ నిషేధ చట్టంను ఉల్లంఘిస్తే చర్యలు తప్పవని గుంతకల్ పట్టణ పిపి యూనిట్

వైద్య అధికారిని డాక్టర్ అరుణ అన్నారు. శనివారం పట్టణంలో వైద్య ఆరోగ్యశాఖ ఆధ్వర్యంలో గర్భస్థ శిశువు లింగ నిర్ధారణ నిషేధిత చట్టంపై ప్రజలకు అవగాహన కలిగించేందుకు పట్టణములో ర్యాలీ నిర్వహించారు. ర్యాలీ అనంతరం జరిగిన సమావేశంలో డాక్టర్ అరుణ, డాక్టర్ హరితలు మాట్లాడుతూ గర్భంలోనే ఆడపిల్లను చంపడం - మానవత్వానికి మచ్చ అని అన్నారు. ఆడ - మగ సమానమే అన్నారు. డిప్యూటీ హెల్త్ ఎడ్యుకేటర్ ఆఫీసర్ వేణుగోపాల్, హెల్త్ ఎడ్యుకేషన్ మోహన్, సూపర్వైజర్ గ్రేస్ పద్మలత, ఏఎన్ఎం, వార్డ్ హెల్త్ కార్యదర్శులు ఆశా కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.